www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



పాఠకులకు, ప్రకటనకర్తలకు, కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు

మహా 'శివరాత్రి' పర్వదిన శుభాకాంక్షలు

- ఎడిటర్

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 120 | బుధవారం | 26, ఫిబ్రవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥




# హైదరాబాద్‌లో మెగా డ్రై పోర్టు

- ఇక్కడి నుంచి ఏపీలోని సీ పోర్ట్‌కు అనుసంధానం ఉండేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు
- ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా హైదరాబాద్
- అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా హైదరాబాద్
- హైదరాబాద్ హెచ్ఐసిసిలో బయో ఏసియా -2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి25(వార్త వేదిక సూర్య):** బయో ఏషియా.. హైదరాబాద్ ను ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టింది. హెల్త్ కేర్ రంగం భవిష్యత్తును నిర్దేశించటంతో పాటు. ప్రపంచానికి మార్గదర్శనం చేసే కార్యక్రమంగా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోంది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా కంపెనీలు, హెల్త్‌కేర్, లైఫ్ సైన్స్ మరియు బయోటెక్ కంపెనీలెన్నో హైదరాబాద్ నుంచి పని చేస్తున్నాయి.ముందునుంచీ పరిశోధనలు, కొత్త ఆవిష్కరణ లను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే దార్శనికతతో మా ప్రభుత్వం పని చేస్తోంది. మేం ఇంతకాలం ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం. ఎందరో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఆయా రంగాల్లో శాస్త్ర నిపుణులు, ఇంజనీర్ల సమూహాన్నీ తయారు చేశాం. జీనోమ్ వ్యాలీని ఏర్పాటు చేసు కున్నాం. రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధా న్యమిస్తాం. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ, AI సిటీ తో పాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. ఇప్పుడు దేశంలో హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఇక్కడ జరుగుతున్నాయి. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నాం.కోర్ సిటీ వెలుపల అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు మాన్యుఫాక్షరింగ్ హబ్ ను అభివృద్ధి చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా దీన్ని నెలకొల్పుతాం. చైనా ప్లస్ వన్ అవసరాలు తీర్చే కేంద్రంగా దీన్ని అభివృద్ధి చేస్తాం. ప్రపంచం నలుమూలాల నుంచి పెట్టు బడులను ఆహ్వానిస్తాం. ఓఆర్ఆర్.. ఆర్ఆర్ఆర్... ఈ రెండు రింగ్‌లను రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తాం. ఈ రహదారులకు ఇరువైపులా క్లస్టర్లను మిగతా 2లో..

# ఫోన్ ట్యాపింగ్ మీరు విచారిస్తారా? సీబీఐకి అప్పచెబుతారా?

- తెలంగాణలో ఎరువుల కొరత లేదు
- కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు
- ఎన్ని ఇబ్బందులున్నా ఠంఛన్ గా పీఎం కిసాన్ నిధులు
- కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి25(వార్త వేదిక సూర్య):** దేశంలో రైతాంగానికి అండగా నిలబడ్డ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం, బీజేపీ అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. సోమవారమే పీఎం కిసాన్ డబ్బులు రైతుల ఖాతాల్లో వేశారన్నారు. సంవత్సరానికి మూడుసార్లు ఒక్కరోజు ఆలస్యం గాకుండా ప్రతీ రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. వందకు వందశాతం రైతుల పంట ఉత్పత్తులు పెంపుదలకు, ఎరువులు, విత్తనాలు, సాగు ఖర్చుకు బ్యాంకుల చుట్టూ వెళ్లకుండా ఈ నిధులు ఉపయోగపడు తున్నాయన్నారు.

**తెలంగాణలో 31 లక్షల మంది రైతులకు లబ్ధి..**

అనేక అడ్డంకులు, ఇబ్బందులు, ఆర్థిక సమస్యలు ఉన్నా కేంద్రప్రభుత్వం రెగ్యులర్‌గా పీఎం కిసాన్ నిధులు అందజేస్తుం దన్నారు. 19వ విడత డబ్బులు 9.08 కోట్ల మంది అకౌంట్లలో రూ. 22 కోట్లు జమ చేశామన్నారు. తెలంగాణలో 31 లక్షల మంది రైతులు లబ్ధి పొందారన్నారు. డైరెక్టర్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్ కింద పీఎం కిసాన్ సన్మాన్ నిధి డబ్బులు అందజేస్తున్నామన్నారు.

కొరత వార్తలు చూడగానే కేంద్రంతో మాట్లాడా.. వ్యవసాయ రంగానికి సంబంధించి ఎంఎస్ పీని కూడా పెంచామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎరువుల కొరత ఉందని పత్రికల్లో చూశామన్నారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు క్యూలైన్లలో చెప్పులు పెట్టుకొని ఎదురు చూస్తున్నట్లు వార్తలు వచ్చాయన్నారు. దీనిపై వెంటనే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి జేపీ నడ్డాతో మాట్లాడానన్నారు. అనేక ప్రాంతాల్లో రైతులుఎరువుల కోసం ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వెంటనే కేంద్రం దృష్టికి తీసుకువెళ్లానని చెప్పారు

కేంద్రం స్పష్టంగా రాష్ట్ర ప్రభుత్వం అడిగిన దాని కంటేఎక్కువ కోటా విడుదల చేశామన్నారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవ సరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత కారణంగానే కొంత మంది వ్యాపారస్థులు కృత్రిమ కొరత సృష్టించే చర్యలకు పాల్పడు తున్నారని అన్నారు. ఎరువుల కొరతనే లేదని అధికారులు చెబు తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా యూపీఏ హయాంలో యూరి యాను బ్లాక్ మార్కెట్ కు తరలించేవారన్నారు. కానీ మోదీ ప్రభుత్వంలో ఇలాంటి వ్యవస్థలపై ఉక్కుపాదం మోపామన్నారు.

**9.5 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం అయితే.. 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా పంపాం..**

దేశీయంగా 90 శాతం యూరియాను ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. రామగుండంలో కూడా ఉత్పత్తిని ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. పదేళ్లుగా దేశంలో ఎక్కడా ఎరువుల కొరత లేకుండా కేంద్రం చర్యలు తీసుకుం దన్నారు. పాత అలవాటు ప్రకారం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ అంచనాల ప్రకారం 2024-25 రబీ సీజన్ 9.5 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు అవసరం ఉంటాయని, రాష్ట్రం, కేంద్రం మిగతా 2లో..

# శివరాత్రి నుంచి అంబర్‌పేట ఫ్లైఓవర్ ఓపెన్

- ఏండ్ల తరబడి ట్రాఫిక్ కష్టాలకు చెక్
- రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ జాప్యం వల్లే ఫ్లైఓవర్ పనుల్లో ఆలస్యం
- ఫ్లైఓవర్ కింద మంచి రోడ్డు నిర్మాణం, గ్రీనరీ పనులు చేపడుతాం
- కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి కామెంట్స్
- అధికారులను వెంటబెట్టుకొని అంబర్ పేట్ ఫ్లైఓవర్‌ను పరిశీలించిన కేంద్రమంత్రి

**హైదరాబాద్,ఫిబ్రవరి25(వార్త వేదిక సూర్య):** కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి గోల్నాక చర్చ్ నుంచి అంబర్ పేట్ వాణి ఫోటో స్టూడియో వరకు ఫ్లైఓవర్ పై నడుస్తూ అధికారులతో వివరాలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఆయనతోపాటు R& B, నేషనల్ హైవే



అధికారులు (RO) GHMC అన్ని విభాగాల అధికారులు, వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ, రెవిన్యూ అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడారు."చాదర్ ఘట్ నుంచి వరంగల్‌కు వెళ్లే జాతీయ రహదారికి గతంలో మిగతా 2లో..

# రేవంత్ చేతకానితనం వల్లే ఏడుగురు రైతులు బలి

- ఇవి ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వం చేసిన హత్యలే
- 48 గంటలుగా మోగుతున్న మరణమృదంగానికి ముఖ్యమంత్రిదే పూర్తి బాధ్యత
- ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో వెంటనే వ్యవసాయ ఎమర్జెన్సీ ప్రకటించాలి
- ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్,(వార్తవేదిక సూర్య):** కేవలం రెండు రోజుల వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా ఏడుగురు రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకోవడం, ఎండుతున్న పంటలు కాపాడుకోలేక గుండె పోటుకు గురై అన్నదాతలు మరణించడం అత్యంత విషాదకరం. వ్యవసాయరంగంలో మోగుతున్నఈ చావుడప్పుకు చేతకాని రేవంత్ రెడ్డి పాలనే ప్రధాన కారణం. ఇవి ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వం చేసిన హత్యలే. రాష్ట్ర నలుమూలలా లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నా ముఖ్యమంత్రిలో కనీసం చలనం లేదు. పీకల్లోతు సంక్షోభంలో కూరుకుపోయిన అన్నదాతను కాపాడాలన్న సోయి రాష్ట్రప్రభుత్వంలో అరశాతం కూడా కనిపించడం లేదు.

రైతులకు ధైర్యం చెప్పాల్సిందిపోయి, దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువును కాలం తెచ్చిన కరువుగా చిత్రీకరించే కుట్రల వల్ల అన్నదాతల మనోస్థయిర్యం మరింత దెబ్బతింటోంది. వ్యవసాయ రంగాన్ని పట్టిపీడిస్తున్న ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో, రాష్ట్రంలో వెంటనే వ్యవసాయ ఎమర్జెన్సీని ప్రకటిం చాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అసమర్థతను ఒప్పుకుని, రాష్ట్రంలో మిగతా 2లో..

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

- బందోబస్తుకి 300 మంది పోలీసులు.
- 163 బి ఎన్ ఎస్ ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమలు
- ఓటరు కానీవారు పోలింగ్ కేంద్రం వద్దకు అనుమతి లేదు.
- పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయి.
- సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్




**నల్లగొండ జిల్లా బ్యూరో (వార్త వేదిక సూర్య):** 27వ తేదీన జరగనున్న నల్గొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పి సన్ ప్రీత్‌సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఎన్నికల సామాగ్రికి మిగతా 2లో..

10 లో



"శివ"నామస్మారణమే "మహా శివరాత్రి"

మహా శివరాత్రి సందర్భంగా...

# మాది ఇండియా టీం....కాంగ్రెస్ ది పాకిస్తాన్ టీం

- 27న జరిగే మ్యాచ్‌లోనూ కాంగ్రెస్ టీంను చిత్తుగా ఓడిస్తాం
- 14 నెలల పాలనపై ఎమ్మెల్సీ ఎన్నికలే రెఫరెండంగా తీసుకుందామా?
- సీఎం వస్తే...టీచర్లకు డీఏలు, జీపీఎఫ్ పైసలు, రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ ప్రకటిస్తారని భావించినం
- గుజరాత్, మధ్యప్రదేశ్ లోనే కాదు...తెలంగాణలోనూ ఎప్పటి నుండో దూదేకులవంటి కులాలకు రిజర్వేషన్లు అమలవుతున్నయ్
- 12.5 శాతం ముస్లిం జనాభాలో 10.8 శాతం మందిని బీసీల్లో కలుపుతామంటే ఎందుకు ఒప్పుకుంటాం?
- నూటికి 88 మందికిపైగా ముస్లింలను బీసీల్లో కలిపితే బీసీల పొట్ట కొడితే ఊరుకునే ప్రసక్తే లేదు
- కాళేశ్వరం, డ్రగ్స్, ఫార్ములా ఈ రేస్ కేసుల్లో కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసే దమ్ము మీకు లేదా?



- హైదరాబాద్ సొమ్మును ఆదిలాబాద్, ఆసిఫాబాద్ వంటి వెనుకబడి ప్రాంతాలకు నిధులు ఖర్చు చేస్తోంది నిజం కాదా?
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్,ఫిబ్రవరి25(వార్త వేదిక సూర్య):** "మొన్న జరిగిన ఇండియా పాకిస్తాన్ ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్‌లో ఇండియా గెలిచింది. బీజేపీది ఇండియా జట్టు. పాకిస్తాన్ గెలిస్తే సంబురాలు చేసుకునే ఎంఐఎంతో అంటకాగుతున్న కాంగ్రెస్‌ది పాకిస్తాన్ జట్టు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మ్యాచ్‌లోనూ గెలుపు బీజేపీదే. పాకిస్తాన్‌ను చిత్తు చేసి తీరుతాం" అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ 14 నెలల పాలన బాగుందని విర్రవీగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను రెఫరెండంగా తీసుకునేందుకు సిద్దమా? అని సవాల్ విసిరారు.

తెలంగాణసహా ఏ గ్రామానికి, ఏ మున్సిపాలిటీ, కార్పొరేషన్ కు కేంద్రం ఎన్ని నిధులిచ్చింది? రాష్ట్రం ఎంత ఖర్చు చేసిందనే వివరాలపై లెక్కా పత్రంతో సహా బహిరంగంగా చర్చించేందుకు సిద్ధమని సవాల్ విసిరారు. తాము గతంలోనే సవాల్ చేస్తే సీఎం తోకముడిచిన విషయాన్ని గుర్తు చేశారు. రోజు ఉదయం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్పలతో కలిసి బండి సంజయ్ మిగతా 2లో..

# గల్లంతైన వారి రక్షణకు చర్యలు

**ప్రమాదవశాత్తు ఘటనలపై విమర్శలు తగవు**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



**నల్లగొండ,ఫిబ్రవరి25(వార్త వేదిక సూర్య):** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం చోటు చేసుకుని మూడు రోజులు గడుస్తుంది. టన్నెల్‌లో గల్లంతైన ఎనిమిది మంది ఆచూకీపై ఇంకా స్పష్టత లేదు. రెస్క్యూ టీమ్స్ పలుమార్లు టన్నెల్‌లోకి వెళ్లి ముందుకు వెళ్లే పరిస్థితి లేక పోవడంతో తిరిగి వచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ.. రెస్క్యూ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తిరిగి తీసుకురావడానికి సర్వ శక్తులా ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో అత్యంత నిపుణులైన 10 ఏజెన్సీలు ఈ రెస్క్యూలో పనిచేస్తున్నాయి.. ఇండియన్ ఆర్మీ, ఇండియన్ నేవీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, జియాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ అన్నీ కలిసి పనిచేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

# గుండాల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

**మాజీ కమాండర్ దళం సైనికుడు బిఎస్ ఎఫ్ సుద్దాల ఉప సర్పంచ్ బత్తిని రవి గౌడ్**



**గుండాల, వార్త వేదిక సూర్య ఫిబ్రవరి 25:** ఈ సందర్భంగా బత్తిని రవి గౌడ్ మాట్లాడుతూ హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగలలో మహాశివరాత్రికి ప్రత్యేకమైన స్థానం ఉందని ఆయన అన్నారు. గుండాల మండలం సుభిక్షంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పరమశివుడి కృపా కటాక్షాలతో సుద్దాల ప్రజల,ఆకాంక్ష సుద్దాల గ్రామం మండలం అవ్వాలని ఆకాంక్ష నెరవేరాలని ఆయన అన్నారు.మహా శివరాత్రి పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక భావనతో ఉపవాసం ఉండి పవిత్రంగా జరుపుకుంటారన్నారు.ఆ పార్వతి పరమేశ్వరుని దీవెనల అనుగ్రహంతో గుండాల మండలం సుభిక్షంగా వెలిగిపోతు ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు.

## బండ్రు శోభారాణినీ కలిసిన కానుగంటి శ్రీశైలం

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** హైద్రాబాద్‌లోని తెలంగాణ మహిళా అభివృద్ధి రాష్ట్ర అధ్యక్షురాలు బండ్రు శోభ



రాణిని యాదాద్రి భువనగిరి జిల్లా నీడ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం ,కూనగళ్ల మల్లేశం మర్యాద పూర్వకంగా కలసి శాలువ పూల గుచ్ఛం తో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు పాల్గొన్నారు.

# శివరాత్రి నుంచి అంబర్‌పేట ఫ్లైఓవర్ ఓపెన్

(మొదటి పేజీ తరువాయి)

ఎన్టీఆర్ సీఎంగా ఉన్న సమయంలో రోడ్డు వైండింగ్ చేయడం జరిగింది. అంబర్ పేట చే నెంబర్ వద్ద రెండు వైపులా శ్మశాన వాటిక ఉండటంతో రోడ్డు వైండింగ్ కుదరలేదు. నేను అంబర్ పేట శాసనసభ్యుడిగా, ఎంపీగా చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి.. శ్మశాన వాటిక ఉన్నం దున ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని కోరాను. ఈ మార్గంలో విపరీతమైన రద్దీ ఉంటుంది. స్థానిక ప్రజలు కూడా నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతుంటారు.

ఈ జాతీయ రహదారి గుండా వెళ్లే వరంగల్, ఖమ్మం ప్రజలు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఫ్లైఓవర్ మంజూరు చేయాలని ప్రధాని మంత్రిని అడిగినప్పుడు ఆయన వెంటనే ఒప్పుకొని మంజూరు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కానీ ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి పూర్తిగా సహకరించి పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే.. భూసేకరణ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిది.కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి.. మిగతా ఐదు చోట్ల భూసేక రణ చేసి సహకరించాల్సిన అవసరం ఉంది. ఒకచోట భూసేకరణకు సంబంధించి రూ.2 కోట్ల 51 లక్షలు చెక్కు తీసుకున్న తర్వాత కూడా భూసేకరణకు స్థలం నేషనల్ హైవే అథారిటికి అప్పగించలేదు. దాన్ని త్వరగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలి.జీహెచ్ఎంసీ, నేషనల్ హైవే అధికారులతో ఇటీవల నేను ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఫ్లైఓవర్ కింద మంచి రోడ్డు వేయడంతోపాటు, గ్రీనరీ, బ్యూటిఫికేషన్ చేయాలని నేను అధికారులను సూచించాను. అప్పుడు వాళ్లు స్పందిస్తూ ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సాధ్యం కాదని చెప్పారు. అప్పుడు నేను స్పందిస్తూ.. ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ట్రాఫిక్ ను పైనుంచి పంపి.. కింద రోడ్డు, బ్యూటిఫికేషన్ పనులు చేయాలని సూచించాను. కాబట్టి మిగిలిపోయిన ఆరు చోట్ల కూడా రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేసి నేషనల్ హైవే అథారిటికి అప్పగిస్తే ఫ్లైఓవర్ పనులు త్వరగా పూర్తి చేస్తాం.

ఈ శివరాత్రి నుంచి ఫ్లైఓవర్ మీనుంచి ట్రాఫిక్ వదిలి.. కింద రోడ్డు నిర్మాణం, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని నేను అధికారులను ఆదేశించాను. ఈ ఫ్లైఓవర్కు సంబంధించి నేను గతంలో కేసీఆర్ కు, ఇప్పుడు రేవంత్ రెడ్డికి అనేక ఉత్తరాలు రాశాను. భూసేకరణ ను వేగవంతం చేయాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశాను. ప్రభుత్వం వెంటనే స్పందించి.. మిగిలిపోయిన ఆరు చోట్ల భూసేకరణను చేపట్టాలని నేను కోరుతున్నాను. ఈ ఫ్లైఓవర్ కోసం ఇప్పటి వరకు రూ.338 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఏండ్ల తరబడి ట్రాఫిక్ కష్టాలకు రేపటి శివరాత్రితో కొంత ఉపశమనం కలుగుతుంది”అని కిషన్ రెడ్డి అన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 25-02-2025, మంగళవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 26,19,365 /-**

**శ్రీ స్వామి వారికి 808 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 40,400/- |
| ప్రధాన బుకింగ్ | - | 82,346 /- |
| కైంకర్యములు | - | 1,100/- |
| సుప్రభాతం. | - | 4,400/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,40,400/- |
| వ్రతాలు | - | 42,400/- |
| వాహన పూజలు | - | 6,100/- |
| VIP దర్శనం | - | 1,20,000/- |
| ప్రచారశాఖ | - | 13,500/- |
| పాతగుట్ట | - | 7,400/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,94,500 /- |
| యాదఋషి నిలయం | - | 43,078/- |
| సువర్ణ పుష్పార్చన | - | 43,296/- |
| శివాలయం | - | 8,000/- |
| శాశ్వత పూజలు. | - | 10,000 /- |
| పుష్కరిణి | - | 550/- |
| ప్రసాదవిక్రయం | - | 6,89,980/- |
| లాకర్స్ | - | 280/- |
| అన్నదానం | - | 23,439 /- |
| విమాన గోపురం | - | nill/- |
| లీజెస్ | - | 11,48,196/- |
| ఇతరములు | - | Nill/- |




# హైదరాబాద్‌లో మెగా డ్రై పోర్టు

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి చేస్తాం.

తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం. ఒక మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేసి.. ఇక్కడి నుంచి ఏపీలోని సీ పోర్ట్ కు అనుసంధానం ఉండేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తాం. బయోసైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా హైదరాబాద్ ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా ఎంచుకున్నాం. ఆవిష్కరణలు, పరిశోధన మరియు అభివృద్ధి, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో పని చేస్తున్నాం. నిన్ననే హైదరాబాద్ లో అమ్జెన్ సంస్థ తమ కార్యకలాపాలను విస్తరించింది. ఇది మా సహకారానికి నిదర్శనం. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, మా ప్రభుత్వ సహకారాన్ని అందుకోవాలని, మాతో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రపంచస్థాయి దిగ్గజ కంపెనీ లన్నింటినీ ఆహ్వానిస్తున్నాం. సులభమైన పారిశ్రామిక విధానం, మౌలిక సదుపాయాలు, ఆశించినంత మద్దతు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో భారతదేశంలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉంది. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదికలో, తెలంగాణ రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. విభిన్న రంగాలలో దాదాపు 50,000 ఉద్యోగాలు రానున్నాయి. గత ఏడాది లైఫ్ సైన్సెస్ రంగంలో రూ.40,000 కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించాము.దాదాపు 150పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు విస్తరించాయి.

ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలు అభివృద్ధి చేస్తున్నాం. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని మేము ఆశిస్తున్నాము. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద కీలకమైన చొరవ అయిన గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయి.జర్మన్ కంపెనీ మిల్టెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్ మరియు జన్యు చికిత్సను ప్రారంభించింది. ఈ వేదికపై మరో



నాలుగు బహుళజాతి కంపెనీలను మా పర్యావరణ వ్యవస్థలోకి స్వాగతిస్తున్నాము. గత 25 సంవత్సరాలలో, హైదరాబాద్ ఫార్మా తయారీ, ఐటీ, డిజిటల్ హెల్త్ పవర్ హౌస్‌గా పేరు నిలుపుకుంది.

గత ఏడాది AI హెల్త్‌కేర్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించాము. దేశవిదేశాల నుంచి బయో ఏషియా సదస్సుకు హాజరైన ప్రముఖులు. గొప్ప మనసున్న వారందరికీ అభినందనలు. మీరందరూ తెలంగాణను అనువైన వేదికగా ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నాను. జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డును పొందిన ప్రొఫెసర్ పాట్రిక్ టాన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

# ఫోన్ ట్యాపింగ్ మీరు విచారిస్తారా? సీబీఐకి అప్పచెబుతారా?

(మొదటి పేజీ తరువాయి)

జాయింట్ సమావేశంలో నిర్ణయించాయన్నారు.

కేంద్రం పది లక్షల ఎరువులు పంపించిందన్నారు. అదనంగానే ఇచ్చామన్నారు. 1 అక్టోబర్ నుంచి 22 ఫిబ్రవరి వరకూ కూడా తెలంగాణలో యూరియా అందుబాటులో ఉందన్నారు. గతేడాదితో పోలిస్తే 27.37 శాతం అత్యధికంగా కేంద్రం సరఫరా చేసిందన్నారు. అదనంగా 22 ఫిబ్రవరి 40వేల టన్నుల యూరియాను కేంద్రం అదనంగా పంపిందన్నారు. 23, 24 తేదీల్లో అదనంగా మరో 48వేల టన్నుల యూరియా ముందుజాగ్రత్త చర్యగా కేంద్రం రైతాంగాన్ని ఆదుకోవడం కోసం పంపిస్తున్నట్లు వెల్లడించిందన్నారు. మూడు రోజుల్లో 16వేల టన్నుల యూరియాను పంపిందన్నారు.

### లెక్కల్లో 1.22 లక్షల టన్నుల యూరియా..

ప్రస్తుతం రాష్ట్రంలో ఇంకా 1.22 లక్షల టన్నుల యూరియా లెక్కల్లో ఉందన్నారు. ఇదిగాక 6వేల టన్నులు కృష్ణపట్నం పోర్టు ఆదిలాబాద్ కు, కాకినాడ నుంచి తెలంగాణకు తీసుకువచ్చేందుకు ప్రణాళిక చేశామన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే అత్యధికంగా తెలంగాణకు ఎరువుల సరఫరా చేస్తుందన్నారు. యూరియాను రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో అందుబాటులో ఉంచామన్నారు. వీటిని సరఫరా చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉన్న ఎరువులను సమర్థవంతంగా రైతులకు ఇబ్బంది లేకుండా పంపిణీ చేయాలన్నారు. రైతుల ఇబ్బందులను తొలగించాలని, ఇది ముఖ్యమైన అంశమన్నారు. రైతులు క్యూలో ఉండడం దురదృష్టకరమన్నారు.

### మేధావులు, విద్యావంతుల గొంతుక బీజేపీదే..

పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించిన ప్రచారం కొద్దిసేపట్లో ముగియనుందన్నారు. ఎన్నికల్లో బీజేపీ ఓటర్లను వ్యతిగతంగా కలిసేందుకు ఎక్కువగా ప్రాధాన్యతనిచ్చానన్నారు. ఆ విధంగా ఎంపీలు, ఎమ్మెల్యేలు, కింది స్థాయిలోని ఓటర్లను కలిసే కార్యక్రమాలను చేపట్టామన్నారు. చట్టసభల్లో ఉపాధ్యాయులు, పట్టభద్రుల సమస్యలు వినిపించే వారికే ఓటు వేసి గెలిపించాలని కిషన్ రెడ్డి అన్నారు. శాసనమండలిలో వారి గుండెచప్పుడుగా మారి వారి గొంతుకను బీజేపీ వినిపిస్తుందన్నారు. మూడు సీట్లలో ఒక్కసీటులోనే కాంగ్రెస్ పోటీ చేస్తుందన్నారు.

### ఎవరినో ఎన్నుకుంటే లాభం లేదు.. ఆశీర్వదించండి అండగా నిలుస్తాం..

మేధావులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులు ఎవరినో ఒకరిని ఎన్నుకుంటే లాభం లేదన్నారు. శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకలు, ప్రభుత్వాలను నిలదీసే సత్తా ఉన్న ఏకైక పార్టీ బీజేపీ పార్టీ అని అన్నారు. మూడు స్థానాల్లోనూ బీజేపీ పోటీ చేస్తుందన్నారు. ఈ వర్గాలకు అండగా నిలబడాలని వారిసమస్యల పరిష్కారాల కోసం చొరవ చూపాలని,పోరాటం చేయాలని బీజేపీ పోటీ చేస్తుందన్నారు. ఈ మూడు స్థానాల్లో బీజేపీని ఆశీర్వదించి అండగా నిలవాలని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

### సీఎం మాటలు నీటిమూటలే..

ఒక్కసీటులోనే పోటీ చేస్తున్న కాంగ్రెస్ సీఎం 14 నెలలుగా మాట్లాడిన మాటలే ఈ ప్రచారంలోనూ మాట్లాడారని అన్నారు. ఆయన మాటలకు విద్యావంతులు పట్టించుకోరని అన్నారు. తెలంగాణకు సీఎం అయిన రేవంత్ రెడ్డి ఆయన అసమర్థతను తమపై రుద్దుతున్నారన్నారు. మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదన్నారు. తాను అడ్డుకుంటున్నానన్నది పూర్తిగా అవాస్తవమన్నారు. మెట్రోకు నిధులు, ప్రణాళికలు ఎవరన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెట్రో నిర్మాణం చేయదలిస్తే కేంద్రం, తాను ఎందుకు అడ్డుకుంటామని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏదైరనా ప్రాజెక్టు నిర్మాణం చేస్తే తమకు అడ్డుకోవాల్సిన అవసరం లేదన్నారు. సీఎం స్థాయి వ్యక్తి బీజేపీని, తనను విమర్శిస్తూ కాంగ్రెస్ అధిష్టానం మెప్పుకోసం ప్రయత్నిస్తున్నాడని అన్నారు. ఈ ఆరోపణలు, విమర్శలు అందులో భాగమేనన్నారు.

### ఫోన్ ట్యాపింగ్ మీరు విచారిస్తారా?.. సీబీఐకి అప్పచెబుతారా?

కేంద్రం ఆధ్వర్యంలో రీజినల్ రింగ్ రోడ్డును తీసుకువచ్చామన్నారు. నీటి వివాదాలపై సమిష్టిగా నిర్ణయం తీసుకోవాలని పోరాడాలని, సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సీబీఐకి ఇవ్వాలని బీజేపీ కోరిందన్నారు. తాము ఎందుకు అడ్డుకుంటున్నామని నిలదీశారు. నిందితులు ఎవరి హయాంలో విదేశాలకు వెళ్లారని నిలదీశారు. ఇతరదేశాల నుంచి నిందితులను తీసుకురావాలంటే ఎన్నో నియమ నిబంధనలు ఉంటాయన్నారు.

1996 నుంచి పోరాటం చేస్తుంటే అనేక సంవత్సరాల తరువాత బాంబు పేలుళ్ల నిందితులను అమెరికా కోర్టు ఇప్పటికి అనుమతించిందన్నారు. ఒక సీఎం స్థాయి పరిపాలనపై అవగాహన లేకుండా ఈ రకమైన మాటలతో నవ్వుల పాలు కావొద్దన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగిస్తే తేల్చే బాధ్యత తమదన్నారు. కాళేశ్వరం, ఔటర్ రింగ్ రోడ్డు, ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు, భూముల కొనుగోలు, మేడిగడ్డల మీద అధికారంలో రాకముందు విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ, వచ్చాక మాట మార్చి తప్పుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి విధానాలను కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి విమర్శించారు. చేతనైతే దర్యాప్తు చేసి శిక్షించాలని, లేదంటే సీబీఐకి అప్పజెప్పాలని అన్నారు.

# మాది ఇండియా టీం....కాంగ్రెస్ ది పాకిస్తాన్ టీం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

సంజయ్ ఏమన్నారంటే.....ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పేరుతో తెలంగాణలో ఇండియా టీం, పాకిస్తాన్ టీం మధ్య మ్యాచ్ జరగ బోతోంది. ఇండియా గెలవాలనుకుంటే బీజేపీకి ఓటేయండి. పాకిస్తాన్ గెలవాలనుకుంటే కాంగ్రెస్‌కు ఓటేయండి. బీజేపీ గెలిస్తే పట్టభద్రుల, టీచర్ల ఆకాంక్షలను నెరవేరుస్తాం.

కుల గణనకు మేం వ్యతిరేకం కానేకాదు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడాన్ని వ్యతిరేకిస్తున్నాం. తెలంగాణలోనూ ఎప్పటి నుండో దూదేకుల కులాలకు ఎప్పటి నుండో రిజర్వేషన్లు అమలు... మేం ఏనాడూ అభ్యంతర పెట్టలేదు. కానీ 12.5 శాతం జనాభా ఉన్న ముస్లిం జనాభాలో 8.8 శాతం మందిని బీసీల్లో కలుపుతామంటే ఎందుకు ఒప్పుకుంటాం?. నూటికి 88 మందికిపైగా ముస్లింలను బీసీల్లో కలిపి నిజమైన బీసీల పొట్టకొడతారా?. ముస్లింలందరినీ బీసీల్లో చేర్చి బిల్లు పంపితే ఎందుకు ఆమోదించాలి? 60 లక్షల మంది బీసీల జనాభా ఎట్లా తగ్గిందో సమాధానం చెప్పాలి. సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ జనాభా 56 శాతం జనాభా ఉందని నాటి మంత్రులు కేటీఆర్, హరీష్ అసెంబ్లీలో చెబితే ఎందుకు అభ్యంతరం చెప్పలేదు?. ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైకోర్టులో పిటిషన్ వేసి సీబీఐ విచారణ జరిపించాలని కోరితే ప్రభుత్వం ఒప్పుకోని విషయం నిజం కాదా?. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతే ప్రభాకర్ రావు, శ్రవణ్ విదేశాలకు పారిపోయారు.

మీరు వాళ్లను అరెస్ట్ చేయకుండా పారి పోయేలా చేసిందే కాంగ్రెస్. మీరు విదేశాలకు పంపిస్తే...మేం పట్టుకురావాలా? కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని పోలీసులు చెప్పిన తరువాత కూడా ఆయనకు కనీసం నోటీసు కూడా ఎందుకియ్యలే?.

కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసే సాహసం కూడా చేయలేని అసమర్థులు మీరు. ఫాంహౌజ్ డ్రగ్స్ లో కేటీఆర్ ఉన్నాడని చెప్పింది రేవంత్ రెడ్డే కదా?. విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై జస్టిస్ లోకూర్ కమిషన్ నివేదిక ఇచ్చి 3 నెలలైనా ఇంతవరకు ఎందుకు బయటపెట్టలేదు?. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ వల్లే ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగమైందని సీఎం హోదాలో రేవంత్ రెడ్డే చెప్పారు.. ఎందుకు అరెస్ట్ చేయలేదు?

కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏడాదిగా విచారణ కమిషన్ గడువును పొడిగిస్తున్నారే తప్ప కేసీఆర్ ను ఎందుకు విచారించలేదు?. మీరు విచారణ చేస్తూ కేంద్రం ఎందుకు పట్టుకురావడం లేదంటే ఏమనాలి?. మీకు దమ్ముంటే సీబీఐ విచారణ కోరండి... కేసును సీబీఐకి అప్పగించండి. దోషులందరినీ అరెస్ట్ చేసి బొక్కలో వేస్తాం.

యమునా, గంగా, సబర్మతి ప్రక్షాళనకు అతి తక్కువ ఖర్చుతో చేశారు. కాంగ్రెస్ అగ్రనేత అల్లుడి కోసం రూ.15 వేల కోట్ల ఖర్చయ్యే మూసీ ప్రక్షాళనను రూ.1.5 లక్షలకు పెంచి కమీషన్లు దొబ్బాలనుకుంటే కేంద్రం ఎందుకు సహకరించాలి?.

తెలంగాణ నుండి రూపాయి వెళితే 42 పైసలే కేంద్రం ఇస్తోంది... బీహార్, యూపీలకు ఎక్కువ ఇస్తున్నారని చెప్పడమేంది? వెనుకబాటు ఆధారంగా కేంద్రం ఆయా రాష్ట్రాలకు నిధులను పంపిణీ చేస్తున్న విషయం మీకు తెలియదా? తెలిసి ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టాలను కుంటున్నారా? తెలంగాణ రెవిన్యూలో అత్యధిక షేర్ హైదరాబాద్ దే.... కానీ ఆదిలాబాద్, ములుగు వంటి వెనుకబడిన జిల్లాలకు అధిక నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోంది? అట్లని హైదరాబాద్ కు అన్యాయం చేసిందని అనుకోవాలా?.

యూపీఏ 10 ఏళ్ల పాలనలో 2.94 కోట్ల ఉద్యోగాలను మాత్రమే సృష్టించింది. మోదీ 10 పాలనలో 17 కోట్ల 19 లక్షల ఉద్యోగాలను సృష్టించింది నిజం కాదా?. రెండేళ్లలోనే రోజ్ గార్ మేళా పేరుతో 9 లక్షల 25 వేల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసింది నిజం కాదా?. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తానన్నవ్...ఎటు పోయింది?. తెలంగాణ అభివృద్ధిలో కేంద్రం ఏం చేసింది? రాష్ట్రం ఏం చేసిందనే విషయంపై గ్రామాల వారీగా లెక్కలతో సహా చర్చకు సిద్ధం. మేం సవాల్ చేస్తే సీఎం తోకముడిచారు.

ఎమ్మెల్సీ ఎన్నికల క్రికెట్ మ్యాచ్ లో బీఆర్ఎస్ జట్టే లేదు... ఆ టీంకు సభ్యులే లేక మ్యాచ్ నుండి వైదొలగింది. వరి వేస్తే ఉరేనని కేసీఆర్ అంటే.... రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి కూడా వరి వేయుద్దు... వేస్తే నష్టపోతారని రైతులను హెచ్చరిస్తున్నారు... మీకు, బీఆర్ఎస్ పాలనకు తేడా ఏముంది? ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు పడ్డా నీటి కటకట ఎందుకొచ్చింది? మీ అసమర్థత, పొరుగు రాష్ట్రానికి నీటిని దోచిపెట్టడంవల్లే ఈ దుస్థితి వచ్చింది.

ప్రధాని మోదీని పెద్ద బీసీ, నన్ను చిన్న బీసీ అంటూ బీసీ సమాజాన్ని అవమానిస్తవా? మోదీ బీసీయే కాదని చెప్పిన ముఖ్యమంత్రే... ఇయాళ పెద్ద బీసీ అంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు వస్తుంటే...రూ.4 వేల నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాల భర్తీ, ఉద్యోగులకు డీఏలు, జీపీఎఫ్ సొమ్ము, రిటైర్డ్ బెన్ ఫిట్స్, ఫీజు రీయంబర్స్ బకాయిలపై ప్రకటన చేస్తారని ఆశపడ్డ పట్టభద్రులు, ఉద్యోగులను నిరాశకు గురి చేసినవ్. ఉద్యోగులకు ప్రతినెలా జీతం ఇవ్వడం మీ బాధ్యత... వాళ్లు పనిచేస్తేనే జీతాలిస్తున్నవ్ కదా... ఏదో బిచ్చమేస్తున్నట్లు మాట్లాడతారా?. 6 గ్యారంటీలు సహా మేనిఫెస్టో హామీలన్నీ అమలు చేశారని భావిస్తే... ఆ పార్టీకే ఓటేయండి. మీ సమస్యలపై నిరంతరం పోరాడుతూ సర్కార్ మెడలు వంచేది బీజేపీయే అనుకుంటే మాకు మద్దతివ్వండి. మీకు ఏ కష్టమొచ్చినా బీజేపీ అండగా ఉంటుంది. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిల ఇప్పించేలా మీతరపున కొట్లాడుతోంది బీజేపీయే.

కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలి? 14 నెలల్లో మీరు ఒరగబెట్టిందేమిటి? 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయనందుకా? నిరుద్యోగ భృతి ఇవ్వ నందుకా? మహిళలకు నెలనెలా రూ.2500లు ఇవ్వనందుకా? తులం బంగారం, స్కూటీ ఇవ్వనందుకా? రైతు భరోసా ఎగ్గొట్టినందుకా? 20 లక్షల మందికి రుణమాఫీ ఎగ్గొట్టినందుకా? విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇవ్వనందుకా? ఉద్యోగ, ఉపాధ్యాయులకు 5 డీఏలియ్య నందుకా? పెన్షన్ పైసలు ఇయ్యనందుకా? దాచుకున్న జీపీఎఫ్ పైసలను కూడా ఇయ్యనందుకా? ఆఖరికి రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ ఇవ్వకుండా ఉద్యోగులను రోడ్డున పడేస్తున్నందుకు మీకు ఓటేయాలా? బీజేపీకి ఓటేస్తే ప్రతిరోజు మీ పక్షాన కొట్లాడతాం... ప్రభుత్వ మెడలు వంచి మీ సమస్యలను పరిష్కరించేలా చేస్తాం.

నన్ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తప్పించి బీసీలకు అన్యాయం చేశారనడం అబద్ధం.బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, కేంద్ర మంత్రిగా ప్రమోషన్ ఇచ్చింది. కాంగ్రెస్ పాలన బాగుందని విర్రవీగుతున్న సీఎంకు సవాల్ చేస్తున్నా...మీ 14 నెలల పాలనపై ఎమ్మెల్సీ ఎన్నికలే రెఫరెండంగా తీసుకుందామా?

## రేవంత్ చేతకానితనం వల్లే

# ఏడుగురు రైతులు బలి

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటిదాకా జరిగిన దాదాపు 440 మంది రైతుల మరణాలకు పూర్తి బాధ్యత వహించాలి. అప్పుల ఊబిలో పూర్తిగా కూరుకుపోయి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను కష్టాల కడలి నుంచి ఇకనైనా గట్టెక్కించేందుకు ప్రభుత్వం స్పెషల్ ప్యాకేజీ ప్రకటించాలి. పదేళ్లు పండగలా సాగిన వ్యవసాయాన్ని 14 నెలల్లో పాతాళంలోకి నెట్టి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మునిగి తేలుతున్న ముఖ్యమంత్రి తన పరిపాలనా వైఫల్యానికి క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాయాలి. పనికిరాని ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజల నెత్తిన రుద్ది, ఏడాది కాలంగా పత్తా లేకుండా పోయిన రాహుల్ గాంధీ, తెలంగాణలో ప్రమాదకరసంఖ్యలో జరుగుతున్న అన్నదాతల ఆత్మహత్యలపై వెంటనే స్పందించాలి. రుణమాఫీ పేరిట రేవంత్ రెడ్డి చేసిన మోసం చాలదన్నట్టు, పెట్టుబడి సాయానికి కూడా పాతరేయడంతోనే తెలంగాణ వ్యాప్తంగా రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. కాళేశ్వరంపై కక్షగట్టి, లేని సాగునీటి సంక్షోభాన్ని సృష్టించడం వల్లే రాష్ట్రంలో భూగర్భజలాలు పాతాళంలోకి పడిపోయాయి. రాజకీయ ప్రతీకారాలకు రైతులను బలిచేస్తూ ముఖ్యమంత్రి క్షమించరాని పాపం చేస్తున్నారు. తెలంగాణ రైతుల ఆర్థనాదాలను పట్టించుకోని కాంగ్రెస్ పార్టీకి ఈ గడ్డపై ఇక నూకలు చెల్లినట్టే..

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

(మొదటి పేజీ తరువాయి)

రక్షణ, పోలింగ్ కేంద్రాల వద్ద ప్రణాళిక ప్రకారం విధులు నిర్వర్తించాలని పోలీసు సిబ్బందికి, అధికారులకు సూచించారు. ఎన్నికల సామాగ్రి తరలించడం, వాటికి రక్షణ కల్పించడం పోలీసు ప్రాథమిక విధి అని, మార్గం లో అన్ని స్థితిగతులు పరిశీలించాలని, ఇబ్బందులు వస్తే అధికారులకు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులకు సమాచార ఇవ్వాలని సూచించారు. పోలింగ్ బూత్ ల వద్ద ఓటర్లు క్యూ లైనులో ఉండాలన్నారు. పోలీసులు పోలింగ్ బూత్ అధికారి అనుమతి లేకుండా బూత్ లోకి వెళ్ళవద్దు అని సూచించారు. ఇతరులను పోలింగ్ బూత్ లోకి అనుమతించద్దు అన్నారు.

ఈ నెల 27 వ తేదీన జరుగనున్న నల్గొండ- ఖమ్మం - వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంభందించి జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో మొత్తం 23 పోలింగ్ కేంద్రాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతుందనీ వివరించారు. దీనికి సంభందించి 300 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు అని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. ఆయుధ పహారాలో పోలింగ్ సామాగ్రిని తరలించడం జరుగుతుంది అన్నారు. ఏడు రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, 23 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 8 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశాం అన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద స్టాటిస్టికల్ సిబ్బంది ఉంటారని, సి సి కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందన్నారు. పౌరులు, ఓటర్లు నియమ నిబంధనలు పాటించాలని ఎస్పి కోరారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# పాత్రికేయులు పోతురాజు రామకృష్ణ మాతృమూర్తికి నివాళులర్పించిన ప్రముఖులు

గండిపేట్, (వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ నియోజకవర్గం పాత్రికేయులు పోతురాజు రామకృష్ణ మాతృమూర్తి పోతురాజు లక్ష్మమ్మ, ఈ నెల 10వ తేదీన అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ ఆరోగ్యం క్షిణించడంతో 16 వ తేదీ ఉదయం మృతి చెందింది. సోమవారం 24 వ తేదీన దినకర్మ,సంతాప సభ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి బుద్వేల్ లోని రామకృష్ణ నివాసంలో నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాల, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజ్, ఎమ్మార్పీఎస్ నేత వనం నర్సింహా మాదిగ, క్యాసారం శంకర్ రావు మాదిగ, ప్రేమావతి పేట్, జైభీమ్ జైరామ్ సంఘం సభ్యులు గోల్కొండ రాజ్ కుమార్, ఎడ్లకాడి సూర్యం, ఎడ్లకాడి అనిల్, అరుంధతి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరని ప్రసాద్, కోరని వరప్రసాద్ అడ్వకేట్, రాజేంద్రనగర్ డివిజన్ భాజపా అధ్యక్షుడు జి. బాబురావు, రాజేంద్రనగర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ రిపోర్టర్లు భుజంగరెడ్డి, వెంకట్, బాలమురళి కృష్ణ, సుజీవన్ రెడ్డి, నర్సింహా, రవికుమార్, బుచ్చన్న, సతీష్, నర్సింహా, గణేష్, రాజేష్, వెంకటేష్, విజయ్, పలువురు అధికారులు హాజరై నివాళు లర్పించారు. అనంతరం రామకృష్ణ కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పోతురాజు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయించిన ఓం సాయి భజన మండలి బృందం వారు ఎల్లమయ్య, శ్యామ్ కుమార్, ఆధ్వర్యంలో ఆలపించిన గీతాలు అందరిని కంటతడి పెట్టించాయి.



## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో
# బీసీలకు మూడు స్థానాలు కేటాయించాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్**

సికింద్రాబాద్ ఫిబ్రవరి 25(వార్త వేదిక సూర్య): మార్చి 20న జరిగే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 29న ఐదు ఎమ్మెల్సీ ల పదవీకాలం ముగుస్తుందన్న కాంగ్రెస్ పార్టీకి నాలుగు ఎమ్మెల్సీలు దక్కే అవకాశం ఉంది కాబట్టి జనాభాలో 50% పైగా ఉన్నటువంటి బీసీలకు రెండు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించి నిజంగా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని నిరూపించుకోవాలని జాజుల అన్నారు.టిఆర్ఎస్ పార్టీకి ఒక ఎమ్మెల్సీ స్థానం దక్కే అవకాశం ఉన్నందున ఆ స్థానాన్ని బీసీలకు ఇచ్చి టిఆర్ఎస్ పార్టీ కూడా బీసీల పక్షపాతాన్ని నిరూపించుకోవాలని లింగంగౌడ్ పేర్కొన్నారు. జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీలకు సమన్యాయం దక్కాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు కూర శ్రీనివాస్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు.

# ఆలయ ప్రాంగణంలో గోశాల పేరుతో దందా చేస్తున్న డివిఆర్ శర్మ

పాలకుర్తి నియోజకవర్గం,ఫిబ్రవరి 25(వార్త వేదిక సూర్య): జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో దారుణం చోటుచేసుకుంది.పాలకుర్తి పట్టణంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఆర్యవైశ్య సత్రం వెనుక పాడు బడిన బావిలో గోశాలలోని గోవులు మృత్యువాతపడటం కలకలం రేపుతోంది. మంగళవారం ఆ ప్రాంతంలో పొదల్లో నుంచి దుర్వాసన వచ్చింది. ఏంటా అని చూడగా పదుల సంఖ్యలో గోవుల కళేబారాలను కనిపించడంతో అక్కడి స్థానికులు షాక్ అయ్యారు.

సోమన్న సన్నిధి పరిసరాల్లో గుట్టపై ప్రధాన అర్చకుడిగా పని చేస్తున్న దేవగిరి రమేష్ శర్మ ప్రైవేట్‌గా గోశాల నిర్వహిస్తున్నాడు. ఇటీవల కళేబరాలకు తరలిస్తున్న సుమారు 250 కి పైగా గోవులను పట్టుకున్న పోలీసులు గోవులను కాపాడేందుకు డివిఆర్ శర్మ గోశాలకు అప్పగించిన విషయం తెలిసిందే...! అయితే



గోవులకు సరైన రక్షణ, తినడానికి గడ్డి మోత లేక డొక్కలు ఎండి ఆకలితో అలమటించి పదుల సంఖ్యలో గోవులు మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఇన్సూరెన్సు కంపెనీతో

ఒప్పందాలు కుదుర్చుకుని గోవులకు ఇన్సూరెన్సు చేయించి చనిపోయిన తర్వాత ఒకటి, రెండు రోజులు ఉంచి క్లైమ్ చేయించుకుని పెద్ద మొత్తంలో డబ్బులు కాజేస్తున్నారని స్థానికుల నుండి బలమైన ఆరోపణలు లేకపోలేదు. కేవలం గోశాల పేరుతో దందా నిర్వహిస్తూ గోవులకు రక్షణ కల్పించకుండా

క్లైమ్ డబ్బుల కోసమే ఉద్దేశపూర్వకంగానే తిండి పెట్టకుండా చంపుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిని రహస్యంగా ఆర్యవైశ్య సత్రం వెనుక ఉన్న పాడు బడిన బావితో పాటు చెరువులో జెసిబి సహాయంతో పెద్ద పెద్ద గుంతలు తీసి పూడ్చి పెడుతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది.

ఇదిలా ఉండగా మహ శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ గోవుల కళేబరాలతో వచ్చే దుర్వాసన సమస్యలు చోటు చేసు కోవడం కలకలం రేపుతోంది. అర్చక జేఏసీ ముసుగులో గోవులను గోస పెడుతున్న బాధ్యుడైన డివిఆర్ శర్మపై చర్యలు తీసుకోవాలని గోసంరక్షణ కార్యకర్తలు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా తెలంగాణ బడ్జెట్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ స్పోర్ట్స్ మీట్

ఎల్ బి నగర్, ఫిబ్రవరి 25(వార్త వేదిక సూర్య): సరూర్‌నగర్ మండల పరిధిలోని బడ్జెట్ స్కూల్‌ల ఆధ్వర్యంలో చంపాపేట్, మంద యాదవ్ రెడ్డి గార్డెన్‌లో తెలంగాణా బడ్జెట్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ మల్‌రెడ్డి రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. GHMC ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి మరియు అసోసియేషన్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్య అతిథి మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ, సరూర్‌నగర్ పరిధిలోని బడ్జెట్ స్కూల్‌లలో దాదాపు 5000 మంది విద్యార్థుల కోసం క్రీడా పోటీలు నిర్వహించడం ప్రశంసనీయమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి అని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రూ. 375 కోట్లు కేటాయించడం ఎంతో ప్రోత్సాహకరమని తెలిపారు. యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకు అనేక వినూత్న కార్యక్రమాలు







చేపట్టడం ద్వారా వారికి స్ఫూర్తిని అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు.

కార్పొరేట్ స్కూల్‌ల స్థాయిలోనే బడ్జెట్ స్కూల్‌లు కూడా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పరిమిత ఫీజులతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో బడ్జెట్ స్కూల్‌ల పాత్ర అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, చంపాపేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డి, చైతన్యపురి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బండ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సోలిపురం వెంకట్రామ్ రెడ్డి, తోకటి కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేయంసిలో కమిషనర్, అధికారుల తీరితో
# వెనుకబాటుకు గురవుతున్న కార్పొరేషన్

**చర్యలు తీసుకోవాలని సీఎంను కోరిన ఎన్ హరీష్ గౌడ్**



గండిపేట్, (వార్త వేదిక సూర్య): బండగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్పొరేషన్ కమిషనర్ సిబ్బంది టాక్స్ ల రూపంలో అనధికారిక కట్టడాలకు అనుమతులు ఇస్తూ తీవ్ర అవినీతికి పాల్పడుతున్నారని కార్పొరేషన్ నాయకులు ఎన్. హరీష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న హైడ్రాన్ సైతం బేఖాతర్ చేస్తూ చెరులపై నాళాలపై కట్టడాలకు అనుమతులు ఇవ్వడం చేత వర్షాకాలంలో నేషనల్ హైవేపై సైతం నీరు ఆగిపోయి ప్రజలకు ప్రమాదాలను కొనిచ్చిపెడుతుందన్నారు కార్పొరేషన్‌లో పీరంచెరువు అభివృద్ధికి సహకరించకపోగా చెరువు మొత్తం అన్యాక్రాంతం అయిపోయి అనేక కట్టడాలకు నిలవగా మారింది అన్నారు. ఈ కట్టడాల వల్ల ఇక్కడ ఉండే పాశుపక్షాదులకు కూడా తాగడానికి నీరు లేకుండా కలుషితమైం దన్నారు. దీనికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. తిరిగి చెరువులో కట్టడాలకు అనుమతులు మంజూరు చేయడం ద్వారా చెరువు పూర్తిగా కూచించుకు పోయిందన్నారు. ఈ మేరకు వివరాలను ఫిర్యాదులో జతచేసినట్లు తెలిపారు. మౌలిక వసతుల కల్పనలో ఏమాత్రం చొరవ చూపడం లేదన్నారు. కనీసం అవగాహన లేదని మళ్లీ పద్దారు కార్పొరేషన్ అభివృద్ధికి కృప కల్పనకు ఎలాంటి అవగాహన లేని ఉద్యోగులను కార్పొరేషన్కు కమిషనర్గా నియమించడం వల్ల అన్ని వనరులు ఉన్న కార్పొరేషన్ వెనుకబాటుకు గురవుతుందన్నారు. ఈ మేరకు గ్రూప్ వన్ సాయి అధికారిని కమిషనర్ గా నియమించి అభివృద్ధికి పాటుపడాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

# నేడు టీటీడీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి అభిషేకములు

హైదరాబాద్, ఫిబ్రవరి 25. (వార్త వేదిక సూర్య): తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బుధవారం మహాశివరాత్రి




పర్వదినం సందర్భంగా ఎంపిక చేసిన ఆలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమం భజన కార్యక్రమాలను నిర్వహిస్తు న్నట్లు టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ హరినాథ్ గూడూరు ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లా పరిధిలో పురాతన స్పటిక లింగ మహా దివ్య క్షేత్రం శివపురి కాలనీలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయము నందు, రంగారెడ్డి జిల్లా శ్రీ లక్ష్మీగణపతి కాలనీలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం నందు, శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం శివహిల్స్ సూరారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నందు, శ్రీ శివాలయం వికారాబాద్ జిల్లా నందు మహాశివరాత్రి పర్వదిన అభిషేక పూజలు టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను వారు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార మండలి సభ్యులు డాక్టర్ టి సురేందర్ అయ్యాళ్వార్, ఆయా ఆలయాల ప్రతినిధులు సోమశేఖర్, డాక్టర్ జాల సత్యనారాయణ, శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ ధర్మకర్త ఎ శేషగిరి రావు భక్త మహాశయులు టెంపుల్ మేనేజర్ ముదిగొండ సోమశేఖర్,




జ్యోతి, శ్రీదేవి, యశస్విని, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ జే సంతోష్ రెడ్డి, నర్సిరెడ్డి, సుష్మా, పల్లవి, అర్చక పురోహితులు తదితరులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పరమశివుడి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు.






# బిజెయంసి 18వ వార్డులో అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం

**- మాజీ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్**

గండిపేట్, (వార్త వేదిక సూర్య): బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18 వ వార్డులో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత కల్పించేలా చరవ చూపుతున్నామని వార్డు మాజీ కార్పొరేటర్ ప్రతినిధి కాంగ్రెస్ నాయకులు గోకరి సురేష్ గౌడ్ అన్నారు. మంగళవారం వార్డు పరిధిలోని ఇంది రమ్మ కాలనీలో సిసి రోడ్డు పనులను ఆయన పర్యవేక్షించారు. అనంతరం గోకరి సురేష్ గౌడ్ మాట్లాడుతూ.. స్థానికంగా చేపట్టే అభివృద్ధి పనుల్లో ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఏవైనా తప్పులు జరిగితే తమ దృష్టికి తేవాలని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో చేగూరి రాజు, కాలనీవాసులు స్వామి, ప్రకాష్, గోవింద నాయక్, వెంకటేష్, సురేష్ నాయక్, రవి నాయక్, సిద్దేశ్వర గౌడ్, రవికుమార్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రికి ప్రత్యేక ఏర్పాట్లు

గండిపేట్, (వార్త వేదిక సూర్య): మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలను ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా నిర్వహిస్తామని ఆలే కమిటీ చైర్మన్ రాజేందర్ గౌడ్, అధ్యక్షులు కే నరేందర్ రెడ్డిలు అన్నారు. ఈ మేరకు మంగళవారం వారు మున్సిపాలిటీలోని



ఆలయాన్ని సందర్శించి ఆలయంలో చేపడుతున్న పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆలయంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఎలాంటి సమస్యలు తలెత్తిన తమ దృష్టికి తేవాలని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యాలాల నరేష్, కోశాధికారి ఎం రాఘవరెడ్డి, ఎం సురేందర్రెడ్డి, రవికాంత్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున శర్మ తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యలక్ష్మి కాలనీలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**- మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్ రెడ్డి**

గండిపేట్, (వార్త వేదిక సూర్య): మణికొండ మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కే నరేందర్ రెడ్డి అధికారులను కోరారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని



భాగ్యలక్ష్మి కాలనీలో చేపడుతున్న సిసి రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు ఏమైనా సమస్యలు తలెత్తితే తన దృష్టికి తేవాలని పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ శివ సాయి, కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయుడు, మాజీ ఎంపిటిసి రాఘవరెడ్డి, రవికాంత్ రెడ్డి, భాగ్యలక్ష్మి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన సిబ్బంది పదవి విరమణ వయస్సును 65 ఏళ్లకు పెంచాలి

**- టాసా అధ్యక్షుడు బి.విద్యాసాగర్**

గండిపేట్, (వార్త వేదిక సూర్య): తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్ మూడు ప్రకారం యూనివర్సిటీ ఫ్యాకల్టీ రిటైర్మెంట్ వయసు 60 నుంచి 65 సంవత్సరాలకు పెంచడం జరిగిందని ఈ మేరకు తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం అధ్యక్షుడు బి విద్యాసాగర్ స్వాగతించారు. దీంతోపాటు జీవో ఎంఎస్ నెంబర్ మూడు ప్రకారం వ్యవసాయ ఉద్యానవన వెటర్నరీ యూనివర్సిటీ బోధనా సిబ్బంది కూడా ఈ జీవను వర్తింపజేయాలని ఆయన సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లను కోరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. బోధనా సిబ్బంది రిటైర్మెంట్ వయసు 65 సంవత్సరాలకు పెంచి వ్యవసాయ వర్సిటీ సేవలను మరింత విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు.

# విద్యార్థి దశ నుంచే విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించాలి

**- మాజీ కౌన్సిలర్ ఉషారాణి**



**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** విద్యార్థి దశ నుంచే ఉపాధ్యాయులు విద్యార్థుల్లో విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించేలా కార్యక్రమాలు రూపొందించాలని నార్సింగి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. మంగళవారం నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్ శారదా విద్యానికేతన్ లో అకాడమిక్ ఎక్స్ పో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నారులు పలు అంశాలపై 350 కి పైగా ఎగ్జిబీట్స్ ప్రదర్శనలు ఇవ్వడంతో పలువురిని ఆకట్టుకున్నాయి. సైన్సు, సోషల్, గణితం, నీతికథలు, కమ్యూనిటి హెల్పర్స్ మన దేశ విశిష్టత పండుగలు, దేశ నాయకులు, కవులు- రచనలు, సైన్సు ఎక్స్పరిమెంట్ పర్యావరణం, గ్లోబల్ వార్మింగ్ కృత్రిమ మేధస్సు వంటి అంశాలపై అందరూ చర్చించుకున్నారు. ఈ అకడమిక్ ఎక్స్ పోలో 450 కి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. వివిద స్కూళ్ళ విద్యార్థులు ఎగ్జిటిషన్ను సందర్శించారు. అకాడమిక్ ఎక్స్ పోలో పాల్గొన్న విద్యార్థులకు కరెస్పాండెంట్ భరత్ కుమార్ సర్టిఫికేట్ల ప్రదానం చేసి వారిని అభినందించారు.

# కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఎంబీఏ విభాగం యూనివర్సిటీ ఆఫ్ సౌత్ ఫ్లోరిడా ముమా కాలేజ్ ఆఫ్ బిజినెస్‌తో అవగాహన సదస్సు

**మొయినాబాద్ ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య):**
కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లోని ఎంబీఏ విభాగం యూనివర్సిటీ ఆఫ్ సౌత్ ఫ్లోరిడా ముమా కాలేజ్ ఆఫ్ బిజినెస్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి.

ఈ ఒప్పందం ద్వారా ఎంబీఏ మరియు గ్రాడ్యుయేట్ విద్యార్థులకు నిపుణుల ద్వారా అవగాహన కార్యక్రమాలు మరియు బోధన సలహాలు సూచనలకు ప్రాధాన్యం లభిస్తుంది అంతేకాకుండా మేనేజ్మెంట్ విద్యలో ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలకు సంబంధించి నైపుణ్య శిక్షణకు పరస్పరసహకారానికిఈఒప్పందం దోహదపడుతుంది.

ఈ కార్యక్రమానికి ఉమా కాలేజ్ ఆఫ్ బిజినెస్ నుండి ప్రతినిధిగా భువన్ ఫుల్ హేల్కర్ హాజరయ్యారు కళాశాల చైర్మన్ లయన్ కె కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎంబీఏ విభాగాధిపతి సిహెచ్ చందన, కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ శీలం సాయి సత్యనారాయణ రెడ్డి, డీన్ అకాడమిక్స్



డాక్టర్ నరసయ్య, డీ(సీసెర్చ్ డాక్టర్ జయ హరి, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ డేనియల్ ప్రభాకర్, డీన్ స్టూడెంట్ ఎంగేజ్మెంట్



డాక్టర్ ఉదయశ్రీ, తుటి సంధ్య పి సంయుక్త అధ్యాపకులు హాజరయ్యారు.

# ఒడిదుడుకులు ఎన్ని వచ్చినా విద్యను అందించడమే ఎజెండా

**విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల వీడ్కోలు సమావేశంలో చైర్మెన్ ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మెన్ నవీన్ కుమార్‌లు**

**భువనగిరి, (వార్త వేదిక సూర్య) :**
విద్యా వ్యవస్థలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా చెక్కుచెదరని దృఢ సంకల్పంతో విద్యార్థులకు విద్యను అందించడమే ఎజెండాగా పని చేస్తున్నామని చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ లు అన్నారు. విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం స్థానిక వైయస్సార్ గార్డెన్లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ విద్యార్థులు,సీనియర్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వీడ్కోలు జరుపుకున్నారు. ఈ వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ లు కరస్పాండెంట్ మల్లికార్జున్, ప్రిన్సిపల్ బర్ల బిక్షంలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ దరిపల్లి ప్రవీణ్, వైస్ చైర్మన్



దరిపల్లి నవీన్ కుమార్ లు మాట్లాడుతూ.. విజ్ఞాన్ ఒకేషనల్ తరపున విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ విద్యను ముగించుకొని కళాశాల నుండి వెళ్ళిపోవడం బాధను కలిగిస్తుందని, వారు ఎక్కడ ఉన్నా వారి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ ఉంటే మన భవిష్యత్తులో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకోవచ్చున్నారు. అనంతరం చైర్మెన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు, అధ్యాపకుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు.
విద్యార్థులు, అధ్యాపకులు దరిపల్లి ప్రవీణ్ కుమార్ కు సన్మానం చేసి కేక్ కట్ చేయించి, విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు శ్రీవాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు, కృషి ఐటిఐ ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహ, నరేందర్, రాజు, వెంకటేష్, పూర్వ విద్యార్థులు ఆదిత్య, గణేష్ హత్య అనే నూతన సినీ హీరో, ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కట్ట శంకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.

## హైదర్గూడా చిన్న అనంతగిరి దేవాలయంలో శివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్గూడా చిన్న అనంతగిరి శివాలయంలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు సమాజం అధ్యక్షులు ఎం నరసింహ, ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాట్లను రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్, అత్తాపూర్ ఇన్స్పెక్టర్లు ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు భక్త సమాజం సభ్యులకు సూచించారు. శివాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది ఉన్న భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, భక్తులు ఎవరు ఇబ్బందులు పడవద్దని సూచించారు. వాహనాలను పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలోనే నిల్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బి మల్లారెడ్డి, కోశాధికారి ఎస్ బి హరినాథ్, ముఖ్య సలహాదారులు ఎన్ మల్లారెడ్డి, ప్రచార కార్యదర్శిలు ఎస్ విజయ్ కుమార్, ఎం ఐలయ్య, కార్యవర్గ సభ్యులు సుధాకర్ రెడ్డి, ఎం రాము, ఎస్ సురేందర్, ఎల్ వెంకటేష్, ఎస్ ఆనంద్, ఆర్ జగన్, ఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

## బునాదిగాని కాల్వ పనులు వెంటనే ప్రారంభించాలి

**- అన్నెపు వెంకట్**

**మోత్కూరు: ఫిబ్రవరి 25( వార్త వేదిక సూర్య):** రైతాంగానికి సాగు,త్రాగు నీరు అందించాలని 20 ఏళ్ల క్రిందట ప్రారంభించిన బునాది కాల్వ పనులు వెంటనే ప్రారంభించాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు (మండల కార్యదర్శి) అన్నెపు వెంకట్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం నాడు స్థానిక కె.ఆర్.(సీపీఐ )భవన్‌లో రాష్ట్ర రైతు సంఘం మోత్కూరు మండల 3వ,మండల మహాసభ మండల రైతు సంఘం నాయకుడు మొగుళ్ళ తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సభకు వెంకట్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ బునాదిగాని కాల్వ 2005 సంవత్సరంలో ప్రారంభోత్సవం చేసి నేటికీ పనులు పూర్తిగా ఈ ప్రాంతానికి సాగునీరు అంధక రైతులు త్రీవ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా బునాదికాల్వ పనులు మాత్రం జరగడం లేదని, ఇటీవల భారీనీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటి శాఖ అధికారుల సమావేశం నిర్వహించి 265.65 కోట్లు రూపాయలు కాల్వ మరమ్మతుల కోసం విడుదల చేస్తున్నట్టు ప్రకటించారే తప్పా,ఆచరణలో అమలు చేయటంలో పూర్తిగా విఫమైయ్యారని ఆరోపించారు. ఇప్పటికైనా వెంటనే టెండర్లు పిలిచి కాలువ పనులు పూర్తి చేసి సాగు,తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు ఈ కాల్వ పనులు ప్రారంబించని యెడల రైతాంగాన్ని రాజకీయంగా ఐక్యంగా చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచిన రైతుబంధు రెండు ఎకరాల లోపు రైతులకు వేసి చేతులు దులుపుకుందన్నారు.సాగు చేసిన



వ్యవసాయ భూములకు ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇవ్వాలని, రుణమాఫీ రైతులందరికీ వర్తింప చేయాలని వెంకట్ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల రైతు సంఘం కార్యదర్శి దొండ ఎల్లయ్య, పైళ్లసత్తిరెడ్డి, కడ మంచి వీరస్వామి, కొమ్ము రాములు, గొలుసుల యాదగిరి, పులకరపుమల్లేష్, ఎం.డి.అబ్బాస్ అలీ, బోనగిరి ముత్తయ్య, పంగ శ్రీహరి, బోయిన ఉప్పలయ్య , దొండ రాములు తదితరులు పాల్గొన్నారు అనంతరం మండల రైతు సంఘం అధ్యక్షునిగా మొగుళ్ళ తిరుపతిరెడ్డి,ప్రధాన కార్యదర్శిగా దొండ ఎల్లయ్య, మరో 9 మందితో కమిటీ ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు వెంకట్ ప్రకటించారు.

## పదేళ్ల పాలనలో నిర్లక్ష్యానికి గురైన గ్రంథాలయాలు..

**పెద్ద శంకరంపేట గ్రంథాలయానికి కావలసిన సౌకర్యాలను అందిస్తాం..**

**మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి..**

**పెద్ద శంకరంపేట (వార్త వేదిక సూర్య) ఫిబ్రవరి 25:**
మంగళవారం పెద్ద శంకరంపేట గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి గ్రంథాలయం లోని సమస్యలను



పాఠకులకు అడిగి తెలుసుకున్నారు.. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ శంకరంపేట గ్రంథాలయానికి ప్రహరీ గోడ నిర్మాణం అతి త్వరలో పూర్తి చేస్తామని.. పాఠకులకు ఇబ్బంది కలగకుండా వాష్రూమ్ నిర్మాణంతో పాటు ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించి పాఠకులకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని అన్నారు.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాల ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని 57 వేల ఉద్యోగాలను వేసి నోటిఫికేషన్ లో భర్తీ చేశారని అన్నారు.. పోటీ పరీక్షల కోసం చదువుకునే విద్యార్థులకు పెద్ద శంకరంపేట గ్రంథాలయంలో కావలసిన పుస్తకాలు కొత్త ఫర్నిచర్ 15 రోజుల్లోగా అందిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాల అవుసులు భవాని.. నరసింహ చారి.. హరికిషన్ గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# మద్యం అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**25 సాయంత్రం నాలుగు గంటల నుండి 27 సాయంత్రం వరకు**

**గుండాల మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సైదులు హెచ్చరిక**

**గుండాల వార్త వేదిక సూర్య ఫిబ్రవరి 25 :** ఈనెల 27న జరుగునున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గుండాల పరిధిలో తేదీ 25 సాయంత్రం నాలుగు గంటల నుండి 27వ సాయంత్రం నాలుగు గంటల వరకు మద్యం షాపులు, మరియు ఇతర అన్ని రకాల మద్యం అమ్మకాలను నిలిపివేస్తూ తెలంగాణ ఎక్సైజ్ చట్టం-1968, సెక్షన్ 20, ప్రకారం గుండాల ఎస్ ఐ సైదులు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన తేదీలలో ప్రభుత్వ మద్యం



అమ్మకాలను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఆదేశాలు అమలులో ఉంటాయని ఎస్ ఐ సైదులు . ఈ రెండు రోజులలో సాధారణ మద్యం షాపులతో పాటు ఇతర రకాల మద్యం అమ్మకాలకు లైసెన్సులు పొందిన వారు కూడా ఎటువంటి అమ్మకాలు లేదా సర్వ్ చేయడం జరపకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇట్టి నిబంధనలను అతిక్రమించి మద్యం అమ్మకాలు జరిపే వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లే అవకాశం ఉండడం వల్ల ఎటువంటి మద్యం అమ్మకాలూ జరగకుండా ఉండాలని గుండాల ఎస్ ఐ సైదులు హెచ్చరించారు.




## ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు : లింగంగౌడ్

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 25(వార్త వేదిక సూర్య)**
శివరాత్రి అంటే పవిత్రమైన చీకటి అని,ఈరోజు భక్తులు శివ నామాన్ని, మంత్రాలను మనస్ఫూర్తిగా పఠిస్తు. మహాశివరాత్రి సందర్భంగా శివుడు పార్వతీ సమేతంగా భూలోకానికి వస్తాడని,ఈ రోజున ఎవరైతే శివుడిని నిర్మలమైన మనస్సుతో పూజిస్తారో వారి పాపాలు తొలగిపోతాయని ప్రతీతి.ఈ పవిత్రమైన రోజు సందర్భంగా బందు మిత్రులకు,శ్రేయోభిలాషులకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తు జీవితంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆనందంగా ఉండాలని లింగంగౌడ్ ఆకాక్షించారు.



## జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ మరియు డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 25(వార్త వేదిక సూర్య)**
సితాఫాల్మండి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల మంగళవారం డివిజన్ లోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ మరియు డిప్యూటీ కమిషనర్ సుభాష్ ను మర్యాద పూర్వకంగా కలిసి





త్వరగా నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ తో వాటర్ లైన్ వర్క్స్ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు రానున్న ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని నీటి కొరత ఏర్పడకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాలని కోరారు జి హెచ్ ఎం సి డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ విషయంలో లబ్ధిదారులకు అందేలా చూడాలని కోరారు ఇందిరమ్మ ఇండ్లపై జరుగుతున్న సర్వే సరళిని అడిగి తెలుసుకున్నారు డివిజన్ పలు అభివృద్ధి పనులపై సమీక్షించారు ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ గారు,జి హెచ్ ఎం సి డిప్యూటీ కమిషనర్ సుభాష్ గారు బి అర్ ఎస్ నాయకులు కరాటే రాజు,రాజా సుందర్ తదితరులు పాల్గొన్నారు

## బౌద్ధనగర్ డివిజన్ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

**- కార్పొరేటర్ కంది శైలజ**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 25(వార్త వేదిక సూర్య)**
బౌద్ధనగర్ డివిజన్ ప్రజలు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ స్థానిక కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ కంది శైలజ శ్రీకాంత్ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం మాట్లాడుతూ... ఆ యొక్క పరమశివుని ఆశీస్సులు ఎల్లపుడూ రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరి కుటుంబంలో మంచి జరగాలని కోరుకుంటూ పడి పంటలు అన్ని బాగుండాలని పేర్కొన్నారు



## మార్కండేయనగర్‌లో మహా శివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి : అధ్యక్షులు గద్దె కృష్ణ

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ కాలనీలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు దేవాలయం అధ్యక్షులు గద్దె కృష్ణ తెలిపారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. కాలనీ నుంచి ఆలయానికి స్వామివారిని దర్శించుకునేందుకు తరలివస్తారన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మంచినీటి సదుపాయం, వీధిదీపాలు వంటి సదుపాయాలతో పాటు ఇతర సదుపాయాలను కల్పిస్తామని వివరించారు. ఈ మేరకు భక్తులు సహకరించాలన్నారు.

## గుమ్మడిదలలో శివరాత్రి క్రికెట్ టోర్నమెంట్

**సంగారెడ్డి, ఫిబ్రవరి 25. (వార్త వేదిక సూర్య):** సంగారెడ్డి జిల్లాగుమ్మడిదల మండల కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి గురువారం ఉదయం 6 గంటల వరకు స్థానిక యువజన నాయకులు కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు మంగళవారం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం గ్రామీణ ప్రాంతాల యువకులను ప్రోత్సహిస్తూ శివరాత్రి పర్వదినాన క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానిక వెంకటేశ్వర టాకీస్ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్ల నడుమ పోటీలు జరుగుతాయన్నారు.



టోర్నమెంట్లో పాల్గొనే జట్లు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. టోర్నమెంట్ ఆర్గనైజర్లుగా నరేష్ రాజశేఖర్ రాకేష్ రవి బికరం దాస్ అంజన్న గౌడ్ సురేష్ సాయి హరీష్ ఆశు జగదీష్ అరవింద్ కేతన్ దీపక్ వ్యవహరిస్తారని తెలిపారు. జాగరణ సందర్భంగా నిర్వహిస్తున్న పోటీలను క్రికెట్ అభిమానులు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.






## శివరాత్రి రోజు భక్తులకి ఇబ్బందు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**- చిట్యాల మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేత**

చిట్యాల, ఫిబ్రవరి 25(వార్త వేదిక): శివరాత్రి ఉత్సవాల సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు శివనేనిగూడెంలో ఉన్నటువంటి మహా లింగేశ్వర స్వామి దేవాలయం ఏర్పాట్లు తోందరగా చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ జరగకుండా వసతులు కల్పించాలని శివనేనిగూడెం వార్డు ప్రజలు చిట్యాల మున్సిపాలిటీ కమీషనర్‌కి వినతిపత్రం అందజేశారు. అలాగే వీధుల్లో వెలగని వీధిలైట్ల సమస్య పెరుగుతున్న విధి కుక్కలు, కోతుల సమస్య గురించి వెంటనే చర్యలు తీసుకొని ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతి సైదులు ముదిరాజ్, దేవనక పెద్దులు, బొబ్బలి సుధాకర్ రెడ్డి, రుద్రవరం సహదేవ్, ఎడ్ల మహాలింగం, రుద్రవరం లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరి పాలన దినోత్సవ వేడుకలు

రామన్నపేట, ఫిబ్రవరి 25(వార్త వేదిక):
మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో మంగళవారం నాడు స్వపరి పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి తమ ప్రతిభను కన



బరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు వాజిద తబస్సుమ్, ఉపాధ్యాయురాలు మెహరాజ్ ఫాతిమా, బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా రఫియా, మండల విద్యాధికారిగా అబ్దుల్ రెహమాన్, ప్రధానోపాధ్యాయురాలిగా ఆతిఫా లు అనస్ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.

## డాక్టర్ లక్ష్మణ్‌ను సన్మానించి బీజేపీ మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, రామన్నపేట, ఫిబ్రవరి 25(వార్త వేదిక): వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి తరుపున ఎన్నికల ప్రచారానికి వచ్చిన బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ను రామన్నపేట బీజేపీ మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి శాలువాతో



సన్మానించారు. నకిరేకల్ మండలలోని పాఠశాలలు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పులి సరొత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి, జిల్లా అధ్యక్షులు డాక్టర్ వర్షిత్ రెడ్డి, నకిరేకల్ ఇంచార్జ్ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొదలయ్య, స్టేట్ కౌన్సిల్ నెంబర్ వనం అంజయ్య లు పాల్గొని నకిరేకల్ మండలంలోని పాఠశాలలలో ఉపాధ్యాయులతో సమావేశమై బిజెపి అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## దేవాలయంలో విగ్రహాల అపహరణ

మోత్కూరు ఫిబ్రవరి 25( వార్త వేదిక సూర్య): మోత్కూరు మండలంలోని దాచారం గ్రామంలో ఉన్నటువంటి సీతారామచంద్రస్వామి దేవాలయంలో మంగళవారం నాడు చేటుచేసుకున్న చోరీ గ్రామస్తులలో కలకలం రేపుతోంది. కొంతమంది



దుండగులు అర్ధరాత్రి వేళలో దేవా లయంలో ప్రవేశించి రాముడు,సీత, లక్ష్మణుడు, రంగనాథ స్వామి దేవతల మూర్తి విగ్రహాలను అపహరించినట్లు గ్రామస్తులు తెలిపారు. గతంలో కూడా ఈ దేవాలయంలో విగ్రహాల చోరీ జరిగిందని, వరుసగా దొంగతనం జరుగుతున్న నేపథ్యంలో స్థానిక భక్తులు, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేవాలయ పూజారి శ్రీనివాస చార్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు దోషులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికైనా దేవాలయ అధికారులు ఈ ఆలయంలో ప్రతి నిత్యం పూజలు జరిగేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.





## భువనగిరి జిల్లాలో విద్యార్థులకి ప్రేరణ, అవగాహన సదస్సు

**- ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలి**

**- హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, (వార్త వేదిక సూర్య): విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిని అధిరోహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని ఎంఎన్ ఆర్ గార్డెన్ నందు ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహ సంక్షేమ 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రేరణ అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని, రాబోవు 23 రోజులలో పరీక్షలకు ప్రణాళిక వేసుకొని మంచిగా చదివి 100% శాతం ఉత్తీర్ణత పొంది జిల్లాకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు. పదవ తరగతి అనేది విద్యార్థులకు జీవితంలో పై స్థాయికి వెళ్ళడానికి మొదటి మెట్టు అని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు ఒకటికి రెండు సార్లు చదివి తనకు తానే అంకితభావంతో వ్రాసి పరిశోధించుకోవాలన్నారు. ప్రభుత్వం సంక్షేమ హాస్టల్స్ లో మంచి భోజనం అందజేస్తున్నందున సమయానికి ఫుడ్ తిని జ్ఞాపకశక్తి పెంచుకొని మంచిగా చదవాళ్ళనారు. బీద కుటుంబం నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తరతరాలగా మార్చేది చదువు ఒకటే మార్గం అని కలెక్టర్ హితవు పలికారు. మంచిగా చదువుకొని మంచిగా చదువుకొని జిల్లాలో పదవ తరగతిలో టాప్ ఎవ్వరైతే టాప్ మార్కులు సాధిస్తారో వారికి సైకిల్ బహుమతిగా ఇచ్చి తలిదండ్రుల, జిల్లా యంత్రాంగం సమక్షంలో పెద్ద ఎత్తున సన్మానం చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్య శాఖ అధికారి సత్యనారాయణ, వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, సాంఘిక సంక్షేమ అధికారి వసంతకుమారి, జేఏసీ చైర్మన్ ఎం.ఉపేందర్ రెడ్డి, ఏ ఎస్ డబ్ల్యు వో.తారాబాయి, ఇంపాక్ట్ మోటివేషనల్ టీం, హెచ్ డబ్ల్యు వో ప్రెసిడెంట్ ఇమాన్యూల్, సెక్రెటరీ శైలజ, వసతి గృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27,28 తేదీలలో నాగార్జున సాగర్‌లో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

మోత్కూరు, ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య)

తెలంగాణ రాష్ట్రం లో మాదిగలకు రావాల్సిన న్యాయ బద్ధమైన వాటా సాధించడానికి మూడు దశాబ్దాల చిరకాల కోరిక ఎస్.సి వర్గీకరణ అశంతోపాటు నూతన జెండాఅజెండాలతో నిర్మాణాత్మక లక్ష్యాలను చర్చించేందుకు ఈ నెల 27, 28 తేదీలలో మాదిగ హక్కుల



దండోరా సంఘం నుండి నాగార్జున సాగర్‌లో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా నాయకుడు , మండల అధ్యకులు ఎర్రవెల్లి నాగేశ్వరరావు తెలిపారు.మంగళవారం నాడు ఈ మేరకు ఇందుకు సంభందించిన మహాసభ వాల్ పోస్టర్లను మోత్కూరులో అంబేత్కర్ చౌరస్తా వద్ద స్థానిక నాయకులతో కలిసి నాగేశ్వర్ రావు విడుదల చేశారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ హైదరాబాద్ మాదిగ అమరువీరుల స్మారక భవనానికి స్థలం కేటాయించి , భవన నిర్మాణాన్ని ప్రభుత్వం కేటాయించి, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో కేటాయించిన అసైన్ భూదాన్ భూములకు శాశ్వత పట్టాలు మంజూరు చేయాలన్నారు. ఎస్.సి.ఎస్.టి. సబ్- ప్లాన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి దళితులలో ఎక్కువ శాతం ఉన్న మాదిగలకు జనాభా ప్రాతి పధికన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మాదిగ జరుగుతున్న అన్యాయలపై మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో నాగార్జున సాగర్ లో రాష్ట్ర సభలను జరిగే మాదిగలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా మండల యూత్ అధ్యక్షుడు గుగ్గిళ్ల రాజు మాదిగ, ఉపాధ్యక్షుడు కేశగాళ్ల రాజు మాదిగ విద్యార్థి సంఘం చిర్రాగూడురు గణేష్, గడ్డం యాదగిరి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా అధికారులు సమన్వయంతో పని చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, (వార్త వేదిక): పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమవుతున్నందున మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు హనుమంత రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు మినీ మీటింగ్ హాలులో రంజాన్ మాసం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శాంతి సంఘ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సంబంధిత శాఖలకు కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. నమాజ్ వేళలో కరెంటు ఉండేలా చూడాలన్నారు. రంజాన్ మాసంలో కరెంట్, మంచినీరు వంటి సౌకర్యాలు అందించడం జరుగుతుందన్నారు. మసీదుల వద్ద పటిష్టమైన పారిశుద్య చర్యలు చేపట్టాలని, మంచినీరు సౌకర్యం కల్పించాలని, వీధి దీపాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ముఖ్యంగా ప్రార్ధనా సమయాలలో విద్యుత్ ప్రసారం ఉండేలా చూడాలని ఆదేశించారు. వార్డులలో మంచినీరు సమయానికి వచ్చే లా చూడాలన్నారు. మంచి నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకునే రంజాన్ మాసం అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నందున నిబంధనలు దృష్టిలో పెట్టుకొని జరుపుకోవాలన్నారు. మతసామరస్యానికి ప్రతీక గా జిల్లాను నిలపాలన్నారు.

డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో, మసీదుల వద్ద అన్ని ఏర్పాటులు చేస్తామని, రంజాన్ మాసంలో పూర్తి బందోబస్తు ఉంటుందని, సెక్యూరిటీ ఏర్పాట్లు చేస్తామని, అందరి సహకారంతో సామరస్య వాతావరణంలో రంజాన్ మాసం నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.

మొదటి శుక్రవారం లాస్ట్ శుక్రవారం రోజు మసీదుల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, ఏసిపి రాహుల్ రెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, మత పెద్దలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును విమర్శించే స్థాయి జగదీష్ రెడ్డికి లేదు



గట్టుప్పల,వార్త వేదిక సూర్య ఫిబ్రవరి 25..
గట్టుప్పల మండల కేంద్రంలో టీడీపీ నాయకుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు పై బిఆర్ఏస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను టీడీపీ రాష్ట్ర నాయకులు గోసుకొండ వెంకటేష్ తీవ్రంగా ఖండించారు, వారు మాట్లాడుతూ .నందమూరి తారకరామారావు పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే ప్రభుత్వన్నీ ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని తెలిపారు, చంద్రబాబు నాయుడు ని విమర్శించే స్థాయి జగదీష్ రెడ్డి కి లేదని అన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ పార్టీ సత్తా చాటుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గడ్డం కృష్ణయ్య , ఎండి పాషా, బొల్లా శంకర్ , పేట్టుగళ్ళ అంజయ్య , ఖమ్మం నర్సింహా , దుబ్బాక యాదయ్య, పాల్గొన్నారు.



## ఇంద్రపాల నగరంలో స్వపరిపాలన దినోత్సవం

రామన్నపేట, ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య): రామన్నపేట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంద్రపాలనగరం నందు స్వపరిపాలన దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు విద్యార్థులు అధికారులుగా ఉపాధ్యాయులుగా చక్కని వేషాధారణతో వారి వారి విధులను నిర్వహించారు. అనంతరము ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యా ర్థులు వారి యొక్క అనుభవాలను పంచుకున్నారు. ప్రధానోపాధ్యాయులు కే శేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకున్నట్లయితే వివిధ రంగాలలో రాణిస్తారని చదువుకు పేదరికం అడ్డు కాదని వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సలహాలు సూచనలను ఇచ్చారు ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులను మిఠాయిలను అందజేశారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మహనీయుల స్ఫూర్తిని పొందాలి

**సైకాలజీ మోటివేటర్ , ఏం ఎన్ ఎస్ యూత్ ప్రెసిడెంట్ అచ్చుత్ రాజ్**

మేడ్చల్/వార్తా వేధిక సూర్య: మేడ్చల్ జిల్లా ఉప్పల్‌లోని మహాత్మా జ్యోతి రావు పూలే సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాలలో సైకాలజీ మోటివేటర్ అచ్చుత్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు మహానీయుల



త్యాగాల గురించి తెలుసుకొని స్ఫూర్తి ని పొందాలని, ముఖ్యంగా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, అంబేద్కర్ వంటి మహనీయుల పుస్తకాలు లైబ్రరీ నుండి తీసుకొని సమయం ఉన్నప్పుడు చదవాలని,పుస్తకాలు మనల్ని జ్ఞానం వైపు నడిపిస్తాయని,సమయం వృదా చేయవద్దని, హాస్టల్ లో ఉన్న వస్తువులను పాడు చేయకుండా కాపాడాలని,ఇది మనందరిదని భావించాలని, పాఠశాలలో భూతులు మాట్లాడకూడదని,విద్యార్థి దశలోనే చాలా మంది అబ్బాయిలు మత్తుపానియాలకు బానిసలు అవుతున్నారు అలా కావద్దని, తల్లిదండ్రులతో ప్రేమగా ఉండి వారి ప్రేమను పొందాలని, పాఠశాలలో విద్యార్థులు టీచర్లకు రెస్పెక్ట్ ఇవ్వాలని,టీచర్ చెప్పిన జ్ఞానాన్ని విద్యార్థులు జాగ్రత్తలగా విని నేర్చుకోవాలని,అని సూచించారు .అలాగే పలు సైకాలజీ స్టోరీస్ తో చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఏం ఎన్ ఎస్ మూఢనమ్మకాల నిర్మూలన సంఘం నాయకులు గూడూరి వినోద్ ,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## స్నేహితుని కుటుంబానికి చేయూత

**తమతో పాటు కలిసి చదువుకున్న స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన SSC-2001 బ్యాచ్ మిత్రబృందం.**

మోటకొండూరు/వార్తా వేధిక సూర్య: గత నెలలో అనారోగ్యంతో మృతి చెందిన బావండ్లపల్లి రాజు కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు. తమ చిన్ననాటి స్నేహితుడు బావండ్లపల్లి రాజు అకాల మరణంతో తీవ్ర



విషాదంలో మునిగిపోయిన కుటుంబానికి SSC-2001 బ్యాచ్ చెందిన స్నేహితులు బాసటగా నిలిచారు. అనారోగ్యంతో అకాల మరణం చెందిన స్నేహితుడి కుటుంబానికి 40000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు.

కార్యక్రమంలో సురపంగ శ్రీనివాస్, వంగాల మల్లేష్, బొట్ల నరేష్, రేగు ఉపేందర్, బాల్ద రాజు, వంగాల నాగరాజు, పల్లె మహేందర్, రేగు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ సహాయ కార్యదర్శిని పరామర్శించిన మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం

మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:
ఇటీవలే యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చాడ, నాంచారిపేట తదితర గ్రామాల శివ మాల స్వాములు కుంభమేళా కు వెళ్లి వస్తుండగా ప్రమాదానికి గురయ్యారు.వారిని చికిత్స నిమిత్తం నాగోల్ లోని



సుప్రజ హాస్పిటల్ లో చేర్పించారు.గాయాలైన వారిలో నాంచారిపేట గ్రామ వాసి సిపిఐ మోటకొండూరు మండల సహాయ కార్యదర్శి ముసుకు పెంటరెడ్డి ఉండగా వారిని సిపిఐ మోటకొండూరు మండల కార్యదర్శి గాదగానీ మాణిక్యం పరామర్శించారు.వారి ఆరోగ్య విషయాలు అడిగి తేలుసుకున్నారు.ఈ కార్యక్రమలో వారితో పాటు పలువురు ఉన్నారు.






## ఘాట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

**వలిగొండ ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఘాట్ రోడ్డు నిర్మాణానికి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి 26 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారని మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్దన్ రెడ్డి మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి, ఆరూరు గ్రామ మాజీ సర్పంచ్ జినుకల దానయ్య, ఓబీసీ సెల్ మండలాధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, మత్స్యగిరి దేవస్థాన ధర్మకర్త బండి రవికుమార్, ఆరూరు సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్, నాయకులు ఆవుల సత్యనారాయణ, ఓరుగంటి స్వామి, సుంకి ఆనంద్, ఎలిమినేటి సంతోష్, నరసింహ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సిఎన్ రెడ్డి

**వలిగొండ ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన వేముల చిన్న నరసింహ మంగళవారం మృతి చెందగా మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించి అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త, బిజెపి రాష్ట్ర కార్యవర్గ



సభ్యులు సిఎన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వేముల పెద్ద నరసింహ, వేముల రమేష్, జినుకల మల్లయ్య, బోగారం రామదాస్, బొలుగుల భాగ్య, ఆముద గణేష్, సురకంటి నాగిరెడ్డి, వెంకయ్య గౌడ్, గ్రామ బిజెపి అధ్యక్షులు ఆవుల బిక్షపతి, సోషల్ మీడియా కన్వీనర్ కసిరబోయిన కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన జోగు అంజన్న

**వలిగొండ ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మహాశివ రాత్రి శుభా కాంక్షలు తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉపా ధ్యక్షులు జోగు అంజన్న తెలియజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగలలో మహాశివరాత్రికి ప్రత్యేకమైన స్థానం ఉందని ఆయన అన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పరమశివుడి కృపాకటాక్షాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజల, తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరాలని ఆయన అన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**వలిగొండ, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య):** ఈ నెల 27 న జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భముగా స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులను జిల్లా కలెక్టర్ హనుమంత రావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా




నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ధరణి రికార్డులను పరిశీలించి రైతుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సుచించారు. ఆయన వెంట తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సుద్దాల శివ భక్తులు

**గుండాల వార్త వేదిక సూర్య ఫిబ్రవరి 25:** సుద్దాల గ్రామ భక్తులు ఇబ్బంది పడకుండా ముమ్మర ఏర్పాట్లు చేస్తున్న శివాలయం భక్త సిబ్బంది మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరము నిర్వహించే పండుగ సందర్భంగా భక్తులకు వచ్చే అశేష ప్రజానీకానికి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శివాలయం ప్రాంగణం వద్ద సిబ్బందిచే ముమ్మర ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. భక్తులకు ఇబ్బంది కలగ కుండా శివాలయాన్నిశుభ్రంగా నీళ్లతో కడిగి నీటిగాఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుద్దాల శివాలయ కమిటీ చైర్మన్ గూడ రాజా బోస్ గౌడ్ గారు మాట్లాడుతూ మహాశివరాత్రి జాగరణ ఉపవాసాలు ఎంతో అత్యంత వైభవంగ జరిగే పండుగ సుద్దాల గ్రామాల చుట్టుపక్కల గ్రామాల నుంచి వందల మంది భక్తులు స్వామివారి దర్శనం కోసం వస్తారు అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు శుభ్రంగా చేసిన సిబ్బంది భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా భక్తులకు వారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సుద్దాల శివాలయం భక్త సిబ్బంది దేవి రెడ్డి సంజీవరెడ్డి బీసు నవీన్ బత్తిని ఉపేంద్ర కాసం



శోభ ఏల వరలక్ష్మి ఏల లలిత సరబోజు రమ మబ్బు గోపాల్ ఈరోజు వీరందరూ కలిసి మన శివాలయాన్ని అలంకారాలతోని పాల్గొన్నారు. వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ శివయ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని దీవెనలు కూడా ఉండాలని మరీ మరీ శివాలయం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాం

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి : సిపిఎం డిమాండ్

**మోత్కూరు ఫిబ్రవరి 25 ( వార్తా వేదిక సూర్య):** గత బి.ఆర్. ఎస్ ప్రభుత్వం విస్మరించిన సంక్షేమ పథకాలను అందించేందుకు ఆరు గ్యారెంటీల పేరుతో, ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం సర్వేల పేరుతో కాలయాపన చేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్




కార్డులు పేదలకు అందని ద్రాక్షలా మారాయని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ఆవేదన వ్యక్తం చేశారు.

మంగళవారం నాడు మోత్కూరులో విలేక రులతో మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిననప్పటికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం కాలయాపన చేస్తున్న తీరును చూస్తుంటే, ఆరు గ్యారెంటీలు ప్రజలకు అందని ద్రాక్షలా మిగిలే అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వం పేదోడి ఇంటికల కలగానే మిగిల్చిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన మరుక్షణమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తామని చెప్పిన ప్రభుత్వం దీపావళి, సంక్రాంతి కానుకగా చెప్పారని, నేడు ఉగాది కానుకంటూ పేదోడి చెంతకు ఇందిరమ్మ ఇల్లు చేరనీవ్వటం లేదన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రేషన్ కార్డుల కోసం ప్రజాపాలనలో ధరఖాస్తులు చేయడంతో పాటు, మీసేవలో, రెవిన్యూ కార్యాలయాలలో ఒక్కో లబ్ధిదారుడు నాలుగు చోట్ల ధరఖాస్తు చేసిన నూతన కార్డులు రాలేదని అన్నారు. వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులకు ఇచ్చే ఆసరా పెంక్షన్ రెట్టింపు చేస్తామన్న ఎన్నికల హామీ అమలు కాకపోగా, నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వంలో సంవత్సర కాలంగా కొత్త ఆసరా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకొని ఎదిరి చూస్తున్న ఏ ఆసరా లేని నిరుపేదలకు ప్రభుత్వ భరోసా అందని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, కొంపల్లి గంగయ్య, యాదగిరి తదితరులు ఉన్నారు.

## నీరా చరిత్రను చెరిపివేస్తే సహించం

### కల్లుగీత కార్మిక సంఘం (కే జి కే ఎస్) ఆత్మకురు మండల గౌరవ అధ్యక్షుడు గడ్డం దశరథ గౌడ్

**ఆలేరు/వార్తా వేధిక సూర్య:**

కాంగ్రెస్ ప్రభుత్వం టూరిజం పేరుతో నీరా చరిత్రను చెరిపివేయాలని దుర్మార్గపు ఆలోచన చేస్తున్నదని, అలా చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని కల్లుగీత కార్మిక సంఘం (కేజికేఎస్) ఆత్మకురు మండల గౌరవ అద్యక్షుడు గడ్డం దశరథ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు విలేరులతో మాట్లాడుతూ నీరాకేప్ను యథావిధిగా కొనసాగించాలని, లేకుంటే రాజకీ యంగా కాంగ్రెస్ పార్టీని బొందపెట్టేందుకు వెనకాడ బోమని తెలిపారు. ఎవరైనా కొత్త పనులు చేపట్టి ఉన్న దాన్ని మరింత సుందరంగా తీర్చి దిద్దుతారు. కానీ,ఉన్నది తీసేస్తారా? అని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికీ దుర్మార్గులు, చరిత్రహీనులు చేసే పనిగా పేర్కొన్నారు. 'ఎంత ధైర్యం ఉంటే ఇలా చేస్తారు? బిడ్డా మేము ఊదితే.. మీరంతా కొట్టుకు పోతారు.. కేసీఆర్ తెచ్చిన నీరా చరిత్రను



తుడిచేసే కుట్ర చేస్తున్నారా? ఖబర్దార్' అంటూ హెచ్చరిం చారు. గీత కార్మికులు చెట్లు ఎక్కే ప్రతిమలను తీసేసి ట్యాంక్బండ్ పడేస్తారా? ఎందుకంత అహం కారం? అని మండిపడ్డారు. నీరా కేఫ్ను ముట్టుకుంటే ఊరుకునేది లేదని, అన్ని గౌడ సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గౌడన్నలను భయభ్రాంతులకు గురిచేస్తు న్నదని, ఇప్పటికే వందల మంది గౌడన్నలను జైళ్లలో పెట్టే పరిస్థితులు వచ్చాయని ఆరోపించారు. కేసీఆర్ ముందుచూపుతో దేశంలో ఎక్కడా లేని విధంగా నీరా కేఫ్ తీసుకొచ్చారని, దాంతో గౌడన్నలు కాలర్ ఎగరేసుకొని బతికినట్టు గుర్తుచేశారు. కేసీఆర్ ప్రోత్సాహంతో నీరా కేఫ్ను నిర్మించుకున్నాం. దాని జోలికి వస్తే ఊరుకునేది లేదు అని గడ్డం దశరథ గౌడ్ మండిపడ్డారు. మా ఆత్మగౌరవన్ని దెబ్బతీస్తున్నారు, నార్కోటిక్ డ్రగ్స్ పేరుతో గౌడన్నలను వేధిస్తున్నారు. అని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## యాదాద్రి అనుబంధ శివాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, (వార్త వేదిక):** స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సర మాఘ బహుళ దశమి ఫిబ్రవరి 23 ఆదివారము నుండి మాఘ బహుళ అమావాస్య ఫిబ్రవరి 28 శుక్రవారము వరకు ఆరు రోజులు శ్రీ స్మార్తాగ ప్రకారము పంచాహ్నిక దీక్షతో కొండ పైన గల అను బంధ శివాలయములో అత్యంత వైభవముగా మహాశివ రాత్రి ఉత్సవాలలో భాగంగా ఫిబ్రవరి 25 మంగళవారం ఉదయం నిత్యహవనములు, శివపంచాక్షరీ జపములు, నందీశ్వర పారాయణములు, పంచసూక్త పఠనములు, మూలమంత్ర జపములు, వివిధ పారాయణములు పారాయణీకులు నిర్వహించారు. ఉదయం 10:00 గంటలకి రుద్రహవనము యజ్ఞబ్రహ్మ ఆధ్వర్యములో ఆలయ సిద్ధాంతి, ఆలయ ప్రధానార్చకులు, అర్చకులు, పారాయణీకులు, పురోహితులు అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ వేడుకలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి, కార్యనిర్వహణాధికారి, ఎ.భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ



సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయంత్రం స్తోత్ర, వేద, నమక, చమక పారాయణములు, మంత్రపుష్ప పఠనములు, సోమకుంభ అర్చనలు, మూలమంత్ర పారాయణములు, యథావిధిగా నిర్వహించారు. రాత్రి 07:00 గంటలకి పర్వతవర్ధనీ సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవము అత్యంత వైభవముగా నిర్వహించారు. వేడుకలలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత




**మోత్కూరు: ఫిబ్రవరి 25( వార్తవేధిక సూర్య):** మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త ఎడ్ల పోశమ్మ సోమవారం రాత్రి అనారోగ్యంతో మరణించారు.. పాలడుగు కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
అనంతరం నిరుపేద కుటుంబానికి చెందిన పోశమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి నుండి సేకరించిన రూ..10500 (పదివేల ఐదువందలు) బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, కాంగ్రెస్ నాయకులు బద్ధం యాదిరెడ్డి, అంతటి వెంకటయ్య, ముక్కెర్ల రవి, కొంపల్లి గౌరయ్య,, మహేష్, ఉప్పలయ్య, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

**రామన్నపేట:ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని సూరారం గ్రామంలో మంగళవారం ఎంపీపీఎస్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మామిడి సైదులు మాట్లాడుతూ నిజ జీవితంలో కూడా మీరు అధికారులుగా, ఉపాధ్యాయులుగా, సైంటిస్టుల నాయకులు ఎదగాలని రేపటి పౌరులుగా ఈ దేశం భవిష్యత్తు నిర్మాణంలో కీలకపాత్ర వహించాలని కష్టపడితే ఏదైనా సాధించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంగా టీచర్ , లక్ష్మి టీచర్ , జయపాల్ రెడ్డి, మమత మేడం తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు .

## విధులపట్ల నిర్లక్ష్యం వహించిన పంచాయితీ కార్యదర్శి సస్పెండ్

### ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25(వార్త వేదిక):** విధులపట్ల నిర్లక్ష్యం వహించిన పంచాయితీ కార్యదర్శి ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. వివరాల్లోకి వెళ్ళితే ఈ నెల 20వ తేదీ గురువారం నాడు జిల్లాలోని బొమ్మలరామారం మేజర్ గ్రామ పంచాయితి ను జిల్లా పంచాయితీ అధికారి సందర్శించగా ఆ గ్రామ పంచాయతి కార్యదర్శి గ్రేడ్-IV కె.పద్మజ ఉదయం 11:13 గంటలకి విధులకు హాజరు అయ్యారని, డియస్ఆర్ రిపోర్ట్ ను బిల్ కలెక్టర్ ద్వారా ఆన్లైన్ లో తన లాగిన్ లో అప్లోడ్ చేపించినట్లు గుర్తించారు. 2024-2025 ఆర్థిక సంవత్సరం కి సంబంధిత ఇంటి యజమానులకు డిమాండ్ నోటిసు జారీ చేయలేదని, తప్పుడు పన్ను రసీదులను ఆన్లైన్ లో అప్లోడ్ చేసినట్లు, గ్రామపంచాయితి లో సానిటేషన్ బాగలేదు, బిల్డింగ్ అనుమతులు నియమ నిబంధనలకు విరుద్దంగా జారీ చేసినట్లు, గ్రామపంచాయతి రికార్డులను సక్రమంగా నిర్వహించలేదని గుర్తించారు. ఈ విషయమై బొమ్మలరామారం మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.పద్మజ విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు వారిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ తేదీ 25 మంగళవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు.




## చెన్నకేశవ స్వామి దేవస్థానానికి దాతల సహకారం

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, రామన్నపేట ఫిబ్రవరి 25(వార్త వేదిక):** రామన్నపేట పట్టణంలోని సుప్రసిద్ధ శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానంకు భక్తులు ఉదారతను చాటారు. పట్టణ కేంద్రానికి చెందిన పస్పా మురళి ఆలయానికి సీసీ కెమెరాను అందజేశారు. అలాగే దేవస్థానంకు సౌండ్



పుంగీలు అమంచి వెంకటేష్, ఏనూతల నాగప్ప అందజేశారు. దాతల సహకారంతో ఆలయం మరింత అభివృద్ధి జరుగనున్నదని ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో రాపోలు రాజశేఖర్, కొంపెల్లి సుదేశ్, కానుగంటి మునీష్వర్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు డిసిసి ఉపాధ్యక్షుడి ఆర్థిక సాయం

**వలిగొండ ఫిబ్రవరి 25 (వార్తావేదిక సూర్య):** మండల పరిధిలోని అరూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో వేముల చిన్న నరసింహ మరియు పోలేపాక ఎట్టయ్య లు మృతి చెందగా మంగళవారం డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా



కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్ 2 వేల రూపాయలు, కసిరబోయిన లింగయ్య యాదవ్ 3 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వేముల చిన్న నరసింహ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు, మత్స్యగిరి దేవస్థాన డైరెక్టర్ కొడితాల కర్ణాకర్, దామర అంజయ్య, రేఖ మత్స్యగిరి, పోలెపాక నరసింహ, బుర్ర శ్రీను, రెబ్బస్ సత్తయ్య, మర్రి ముత్యాలు, పోలేపాక చెమ్మయ్య, పోలెపాక చంద్రయ్య, కసిరబోయిన నరసింహ, వేముల నరసింహ, వేముల ఎట్టయ్య, కసిరబోయిన మత్స్యగిరి, చిలకమర్రి శ్రీనివాసాచారి, వేముల రమేష్, మాటూరి మొగులయ్య, రెబ్బస్ నరేష్, ఐలపాక స్వామి, జినుకల మల్లేష్, ఎండి షరీఫ్, పందిరి సంపత్, వేముల శ్రీరాములు, పులగళ్ల స్వామి, శివరాత్రి సంపత్, ఆకుల మత్స్యగిరి, బొలుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.







## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఈనెల 27న సెలవు

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య):** వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఈనెల 27న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిమిత్తం వినియోగిస్తున్న విద్యాసంస్థలు, కార్యాలయాలకు స్థానిక సెలవును ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం ఆమె ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. అందువల్ల ఆయా విద్యాసంస్థలు, కార్యాలయాల అధిపతులు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు గాను పోలింగ్ రోజున (27. 2.2025) స్థానిక సెలవు ఇవ్వాలని ఆమె ఆదేశించారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారు 37 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ,ఈ కేంద్రాల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు ,కార్యాలయాలకు 27 న స్థానిక సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు.

## ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు...

### పెద్దాపురం పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**నాంపల్లి, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య):** మండలం లోని పెద్దాపురం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. తమతో చదువుకుంటున్న తోటి స్నేహితులకు ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధన చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రామ్ తేజ, జిల్లా కలెక్టర్ గా పావని, డీఈఓగా అనూష, సర్పంచ్




గా రాము వేశాదరణతో పాఠశాల ఆవరణంలో సందడి చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కవిత, రోశయ్య, మంజుల పాల్గొన్నారు.

## చిన్నాలను ఆశీర్వదించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య):** ధర్వేశిపురం వేద కన్వెన్షన్ లో జరిగిన అలుగుబెల్లి సైదిరెడ్డి కూతురు, కూమారుల నూతన పట్టు వస్త్రఅలంకరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరై చిరంజీవులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి



మాజీ జడ్పీటీసీ పాశం రాంరెడ్డి, ధర్వేశిపురం దేవాలయ మాజీ చైర్మన్లు అలుగుబెల్లి నర్సిరెడ్డి, కంచర్ల గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు అయితగోని స్వామి గౌడ్, మాజీ కౌన్సిలర్ మందాడి మధుసూదన్ రెడ్డి, నాగుల వంచ వెంకటేశ్వర రావు, యామ దయాకర్, రిటైర్డ్ వార్డెన్ పాతూరి ఇంద్రసేన రెడ్డి, హరి కృష్ణ తదితరులు కూడా పాల్గొని చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది.

## నల్గొండ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నాంపల్లి భాగ్య

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నాంపల్లి భాగ్య రెండోసారి నియమితులయ్యారు. హైదరాబాదులోని గాంధీభవన్ లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు, జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి చేతుల మీదుగా ఈ మేరకు నాంపల్లి భాగ్య నియామక పత్రాన్ని అందుకున్నారు.అదేవిధంగా మహిళా కాంగ్రెస్ పట్టణ కార్యదర్శులుగా నిర్మల, నవనీతను నియమించారు.



ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నల్లగొండ పట్టణంలో మహిళా కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు మహిళా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తానని పేర్కొన్నారు.

# భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**కోరుకొండ, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండల పరిధిలోని తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన నక్కల గండి ప్రాజెక్టు" కింద నష్టపోయిన భూ నిర్వాసితుల సమస్య పరిష్కారము కోసం మంగళవారం నాడు తన నివాసంలో వారి సమస్యలు విని సంబందించిన అధికారులను ఆదేశించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలో ముఖ్యమంత్రి గారి దృష్టిలో తీసుకోపోయే వారి సమస్యలు పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్యాకేజ్ ద్వారా భూ నిర్వాసితులకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వారి జీవనోన్నతికి అవసరమైన సహాయ సహకారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నక్కల గండి ప్రాజెక్టు వంటి అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికి ప్రగతి దిశగా ముందడుగు వేయిస్తాయని,ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రభావితమైన ప్రజల హక్కులు, జీవన ఉపాధితో పాటు




నష్టపోకుండా చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు.

భూమి కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం అందించడం కొత్త జీవనశైలిని ఏర్పరచుకునే అవకాశం కల్పించడం, సమగ్ర పునరావాస పథకాలు అందించడం జరుగుతుందన్నారు. భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వం అసలు లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బుజ్జి లచ్చిరామ్ నాయక్, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,శుక్కో నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ మహా లక్ష్మయ్య,సీనియర్ నాయకులు భరత్ కుమార్,గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య):** చండూరు మండలంలోని తుమ్మలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులై స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు జిల్లా కలెక్టర్ పాత్రధారిగా మీసాల గీతాంజలి . జిల్లా విద్యాధికారి గా కూరుపాటి లవతేజ్ ఇరగదిండ్ల పండు మండల విద్యాధికారి గా ఎంపిడిఓ గా దాసరి సుప్రియ,మండల స్పెషల్ ఆఫీసర్ గా కాశమల్ల శాశ్వత పాత్రలు పోషించారు. అదేవిధంగా ఎ ఎ పి సి చైర్మన్ గా ఇరగదిండ్ల దివ్య, హెచ్ఎం గా పోసాని శివ, పి.ఇ.టి టీచర్ గా కశమల్ల శాంతికుమార్, ఇరగదిండ్ల జస్వంత్ అలాగే ఉపాధ్యాయులుగా కశమల్ల విశాలి, కురూపాటి శృతి, మణి చందన, విశాలి, వైష్ణవి, మీసాల గౌతమి, పెనుగొండ శశిశ్రావ్య, యాదాసీ తనుష్, గార్లపాటి అనన్య, సల్వది ప్రమిద్,మహేశ్వరపు కౌశిక్ కుమార్,




వర్షిణి కురుపాటి, విజ్ఞేశ్వరీ, యాదశి సాత్విక, పెనుగొండ శ్రావ్య, గౌతం, శివ ఉపాధ్యాయులుగా మారి ఆయా తరగతి గదులలో వివిధ పాఠ్య అంశాలపై బోధించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి స్వీయ నిజ జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర పోషించి బోధనలో బోధన అంశాలు తరగతి గది పర్యవేక్షణ పాఠశాల నిర్వహణ ఒకరోజు అనుభవం జీవితంలో మర్చిపోలేని దిగా ఉందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ స్వపరిపాలన దినోత్సవాన్ని ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలగమల్ల రామలింగయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం బండారు చైతన్యల పర్యవేక్షణలో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కురుపాటి శంకర్, సంధ్య, కాశమల్ల అనిల్ ,

మహేశ్వరపు రామలింగయ్య, మమత, ఇరగదిండ్ల ఈదమ్మ, రజిత, కశమల్ల అనిత, దనమ్మ, మీసాల సునీత, దాసరి అంజయ్య, కురుపాటి కమలాకర్, త్రివేణి దాసరి, స్వాతి, శిరీష, మీసాల మహేశ్వరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయభరోసా అమలు చేయాలి

### మార్చి 6న పట్టణ పేదల సదస్సు-సీపీఎం

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య):** గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని పట్టణ పేదలకు అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం డిమాండ్ చేశారు.

మంగళవారం సుందరయ్య భవన్లో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సయ్యద్ హాశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12,000 ఇస్తున్న దానిని పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న భూమిలేని పేదలకు వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 6న సిపిఎం ఆధ్వర్యంలో పట్టణ పేదల సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూమిలేని వారు గ్రామాల్లో ఉన్నవారే పేదల పట్టణాల్లో భూమిలేని వారు పేదలు కాదని ప్రశ్నించారు నల్లగొండ పట్టణంలో ఏడు విలీన పంచాయితీలు చర్లపల్లి అర్జలబావి మర్రిగూడెం మామిళ్ళగూడెం గంధం వారి గూడెం కేశరాజు పల్లి శేషమ్మ గూడెం మరియు శివారు




ప్రాంతాలైన పెద్ద బండ, పానగల్లు, గొల్లగూడెం, పాతబస్తీ, మన్యం చెల్క ,తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

లాటరీ ద్వారా ఎంపికైన డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు వెంటనే ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని ఇల్లు స్వాధీన పరచాలని మార్చి 10న తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం 2022 నాటికి అందరికీ ఇండ్ల సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీ అమలు చేయలేక పోయిందని ఆరోపించారు. పట్టణంలో వేలాదిమంది వార్డు సభలలో ఇంటి స్థలం లేని వారు దరఖాస్తులు పెట్టుకున్నారని ప్రభుత్వం వెంటనే భూమి కొనుగోలు చేసి 120 గజాల చొప్పున స్థలం కేటాయించి కేంద్రం ఐదు లక్షలు, రాష్ట్రం ఐదు లక్షలు మొత్తం పది లక్షల ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ,జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, తుమ్మల పద్మ , అద్దంకి నరసింహ, దండెంపల్లి సరోజ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, కోట్ల అశోక్ రెడ్డి, పాక లింగయ్య, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, భూతం అరుణ, గంజి నాగరాజు, సలివోజు సైదాచారి, మారగోని నగేష్, గుండాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ య.యల్.సి ఎన్నికలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు

- వరంగల్-ఖమ్మం-నల్లగొండ శాసన మండలి ఉపాధ్యాయ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ ముందు 48 గంటలు సైలెంట్ పిరియడ్.
- ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు.
- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్.

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య):** వరంగల్ -ఖమ్మం -నల్లగొండ శాసన మండలి ఉపాధ్యాయ ఎన్నికలు ఈ నెల 27 న జరగనున్న నేపథ్యంలో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకొనుటకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని, పోలింగ్ ముందు 48 గంటలు అనగా ఈనెల 25 సాయంత్రం 4 గంటల నుండి తేది 27-05-2025 పోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పీరియడ్



ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.సైలెన్స్ పీరియడ్‌లో యం.ఎల్.సి ఎన్నికలకు సంబందించిన సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు.జిల్లాలో ఎన్నికల నిర్వహణకు టి.యస్.యస్.పి సిబ్బందితో పాటు దాదాపు 600 మంది సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని వీరందరూ ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యే వరకు విధులు నిర్వహించనున్నారు అన్నారు.జిల్లాలో ఎన్నికలు ముగిసే వరకు 163 BNSS (144) సెక్షన్ అమలు లో ఉంటుందని, ఎవ్వరూ 5 గురి కంటే ఎక్కువ గుంపులుగా ఉండ కూడదని అన్నారు. పోలింగ్ కు 48 గంటల ముందు నుండే ప్రతీ ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమావేశాలు, ఇంటింటా ప్రచారం లాంటివి చేయవద్దని అన్నారు.వేరే నియోజక వర్గం నుండి ప్రచారానికి వచ్చిన వాళ్లు స్థానికంగా ఏవ్వరూ ఉండకూడద్దని, లాడ్జ్ లు, గెస్ట్ హౌస్ లు, హెూటళ్లలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు మరియు రాజకీయ పార్టీ ల వారు ఈనెల 25- సాయంత్రం 4 గంటల లోపు ఖాళీ చేసి వెళ్లిపోవాలని అన్నారు.

# ప్రతిభ పరీక్షలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే విద్యార్థులుమంచి ఫలితాలు సాధించవచ్చు : సిఐ. రాజశేఖర్ రెడ్డి

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్చి 2 నిర్వహించే నల్లగొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కరపత్రం వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం సిఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎప్పుడు ధర్నాలు ఆందోళనలు బంద్‌లు కాకుండా పదో తరగతి విద్యార్థులకు మొదటిసారి రాసే కామన్ ఎగ్జామ్‌కు విద్యార్థులలో ఉన్న భయాన్ని పోగొట్టేందుకు పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు పెట్టడం అభినందనీయమన్నారు. ఈ పరీక్షలు పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఇప్పటివరకు ఎంత చదివాము ఇంకా ఎంత కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని నెరవేరేందుకు కృషి చేయాలని ఇలాంటి ప్రతిభా పరీక్షలను సద్వినియోగం చేసుకోవడం వల్ల విద్యార్థులకు ఒక ప్రాక్టీస్ లాగా ఉపయోగపడుతుందని అన్నారు. భవిష్యత్తులో జరిగే పదో తరగతి విద్యార్థుల కామన్ పరీక్షలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంతో పరీక్షలను రాసి ఉన్నత స్థానాలకు ఎదగాలని కష్టపడి రాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు నిలవాలంటే బాగా చదివి ఉన్నత స్థానంలో ఎదిగినప్పుడే విద్యార్థులు చదివిన చదువుకు ఫలితం ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ యొక్క పరీక్షను ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులు హాజరై జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షను విజయవంతం చేయాలనికొరారు. ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ ని అభినందించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో పదో తరగతి విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసెందుకు ఈ పరీక్షను




ఉపయోగపడుతుందని అన్నారు.

అన్ని నియోజకవర్గ కేంద్రాలు మండల కేంద్రాల్లో ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విద్యార్థులు 30 రూపాయల ఫీజు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. నియోజకవర్గ స్థాయి, జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మురళి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య నల్గొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.ఏ సైఫ్,మారుపాక కిరణ్, స్పందన,సిరి ,సాయి, ప్రణవి పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**నల్లగొండ జిల్లా బ్యూరో, (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నేటితో ముగియనుంది. ఈసీ ఆదేశాల ప్రకారం.. పోలింగ్ ముగిసే సమయానికి సరిగ్గా 48 గంటల ముందు ప్రచారం నిలిపివేయాలి,ఫిబ్రవరి 27 సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగియనుండ డంతో.. ఈరోజు సాయంత్రం 4 గంటలతో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి తెర పడనుంది. ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 27న ఉదయం 8 నుంచి పోలింగ్ ఆరంభం కానుంది. పోలింగ్‌కు మరో రోజే గడువు ఉండటంతో ప్రధాన పార్టీలు బలపరిచిన అభ్య ర్థులు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల స్థానంలో 56 మంది పోటీలో ఉన్నారు.

మొత్తం ఓటర్లు 3,41,313 మంది ఉండగా.. అందులో పురుషులు 2,18,060 మంది, మహిళలు 1,23, 250 మంది, ఇతరులు ముగ్గురు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ -కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గంలో టీచర్ల స్థానంలో 15 మంది పోటీ ఉండగా.. మొత్తం ఓటర్లు 25,921 మంది ఉన్నారు. అందులో పురుషులు 16,364 మంది, మహిళలు 9,557 మంది ఉన్నారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో 19 మంది పోటీలో ఉండగా.. మొత్తం ఓటర్లు 24,905 మంది ఉన్నారు. అందులో పురుషులు 14,940 మంది, మహిళలు 9,965 మంది ఉన్నారు. గతంలో ఎన్నడూ లేనివి ధంగా ఈసారి బహుముఖ పోటీ నెలకొనడంతో.. గెలుపు ఎవరిని వరిస్తుందో అని ఆసక్తికరంగా మారింది. పోలింగ్ ముగిసే వరకు 144 సెక్షన్ కూడా అమలు లోకి రానుంది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







## భారత ఆహార సంస్థలో ప్రత్యేక శుభ్రతా కార్యక్రమం

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య):** స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొనటం ప్రతి వ్యక్తి, ప్రతీ ఉద్యోగీ తన నైతిక బాధ్యతగా భావించాలని భారత ఆహార సంస్థ నల్గొండ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ అన్నారు.

సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛత పక్షోత్సవల్లో భాగంగా కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక శుభ్రత కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులతో కలిసి పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి స్వచ్ఛత ను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని అభిలషించారు. చిన్న చిన్న మార్పులు ద్వారా, తమ పరిసరాలు, కార్యాలయాన్ని మరింత అందంగా, పరిశుభ్రంగా ఉంచుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ సీనియర్ అధికారులు కే ఎన్ కే ప్రసాద్,బిల్లా శ్రీనివాస రావు, సుమలత, పవన్ కుమార్, కుసుమ, కాశి రెడ్డి, అదిమళ్ళ శంకర్, రాము, నిర్వాహకులు సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ జటంగికి మాజీమంత్రి జగదీష్ రెడ్డి నివాళి

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25.(వార్త వేదిక సూర్య):** గత కొంతకాలంగా అనారాగ్యంతో వైద్యసేవలు పొందుతూ అకాలంగా మృతిచెందిన ప్రముఖ అడ్వకేట్ జటంగి వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి, మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి వట్టిఖమ్మంపహాడ్‌లోని వారి నివాసంలో పూలమాలలు వేసి నివాళు లర్పించి.. వారి కుటుంబసభ్యులను పరామర్శించినారు. పరామర్శించిన వారిలో మాజీ



రాజ్యసభ సభ్యులు మాడుగుల లింగయ్య యాదవ్, ఉప్పల ఆనంద్ మారుపెద్ది శ్రీను, నెమ్మాది బిక్షం, నరసింహారావు తదితరులు ఉన్నారు.

## పూల రవీందర్‌ని గెలిపించి బహుజనులు ఐక్యత చాటుకోవాలి

### ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య):**

ఈనెల 27న జరిగే వరంగల్, నల్గొండ,ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికలలో పూల రవీందర్ ని గెలిపించాలని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ అన్నారు.ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యాలయం లో విలాకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అన్ని ఉపాధ్యాయ సంఘాలు అన్ని ప్రజా సంఘాలు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మరియు ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం ఆల్ జాక్టో బలపరిచిన వ్యక్తి పూల రవీందర్ అన్న కావున ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ



బహుజన ప్రజలంతా ఏకమై పూల రవీందర్ ని అత్యధిక మెజార్టీతో మొదటి ప్రాధాన్యత గెలిపించాలని ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న టీచర్లు లెక్చరర్స్ అందరు కూడా కాన్సిరాం అంబేద్కర్ పూలే ఐడియాలజీతోని మన ఓటు మనమే వేసుకొని బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని రాజ్యాధికారమే లక్ష్యంగా పూల రవీంద్ర ని గెలిపించి బహుజనులు ఐక్యత చాటుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్ సంఘం గౌరవ సలహాదారులు కందుల విజయ్ నరాష్ట్ర కార్యదర్శి సురేందర్ నాయక్ జిల్లా కో కన్వీనర్ వినోద్ చారి స్టీరింగ్ కమిటీ సభ్యులు చిత్రం శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి పరశురామ్ నాయి బాలాజీ నాయక్ సురేందర్ పాల్గొన్నారు.

## బిజెపితో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారాన్ని కృషి

### బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల అసెంబ్లీ ఇంచార్జ్ గొంగిడి లచ్చిరెడ్డి ..

### నాంపల్లి మండల కేంద్రంలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ఉపాధ్యాయులను ఓటు అభ్యర్థిస్తున్న గొంగిడి లచ్చిరెడ్డి...

**నాంపల్లి ఫిబ్రవరి 25 న్యూస్ (వార్త వేదిక సూర్యా):** బిజెపితోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని ఎమ్మెల్సీ ఎన్నికల మునుగోడు అసెంబ్లీ ఇంచార్జ్ గొంగిడి లచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పస్నూరు , ముస్టిపల్లి జిల్లా ఉన్నత పాఠశాలలో, కస్తూరిబా పాఠశాల,



మోడల్ స్కూల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయా పాఠశాల ఉపాధ్యాయులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల కావాలంటే , హెల్త్ కార్డులు, 5 డి ఏ విడుదల కావాలంటే ప్రశ్నించే గొంతులైనా బిజెపి అభ్యర్థులను గెలిపించాలని అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేసే బిజెపి అభ్యర్థిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహ , బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ,పోలగోని శ్రీకాంత్ , కామిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు వడ దెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య):**

ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

మంగళవారం తన చాంబర్లో వడదెబ్బపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తీవ్రమైన ఎండల కారణంగా ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, అందువల్ల వడదెబ్బ గురికాకుండా తీసుకునే ముందస్తు జాగ్రత్తలపై పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని తెలిపారు. వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు డాక్టర్ సలహాలను పాటించాలని, ఎండ సమయంలో బయటికి వెళ్లకుండా ఉండాలని, తప్పని పరిస్థితి బయటికి వెళ్ళవలసి వస్తే తలపై టోపీ ధరించి వెళ్లాలని, సరిపోయినంతగా తాగునీరు తీసుకోవాలని ,ఓ ఆర్ ఎస్ పాకెట్లు, నిమ్మరసం, మజ్జిగ ,పండ్ల రసాల వంటివి తరచూ తీసుకుంటూ ఉండాలని తెలిపారు .సన్నని, వదులుగా ఉండే, లేత



రంగు దుస్తులు వాడటం, సూర్యరశ్మి తలపై తగలకుండా టోపీ ,టవల్ వంటివి ధరించడం చేయాలని చెప్పారు . ఎండలు అధికంగా ఉన్న సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఉదయం, సాయంత్రం సమయంలోనే బయటకు వెళ్లాలని తెలిపారు. చిన్నపిల్లలు, వయోవృద్ధులు ఎక్కువగా వడ దెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, వారిని జాగ్రత్తగా చూసుకోవాలని ,ఉపాధి హామీ కూలీలు వడదెబ్బకు గురి కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వారికి ఓ ఆర్ ఎస్ ద్రావణంతోపాటు, తాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలని గ్రామీణాభివృద్ధి అధికారులను ఆదేశించారు . అలాగే ఐసిడిఎస్ ,ఇతర శాఖలలో ఎండలో ఎక్కువగా పని చేసేవారు జాగ్రత్తలు తీసుకోవాలని ,వడదెబ్బకు గురైన వారు తక్షణమే దగ్గరలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ను సంప్రదించాలని, సరైన సలహాలు తీసుకోవాలని సూచించారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పొట్ల శ్రీనివాస్ వడదెబ్బ కారణాలు, నివారణ చర్యలు, ముందు జాగ్రత్త చర్లపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వడదెబ్బపై రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు .

డి సి హెచ్ ఎస్ మాతృ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు హాజరయ్యారు .

# తపస్ బలపరచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలి: బిజెపి ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి

**నల్లగొండ, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య):**

జాతీయ వాద ఉపాధ్యాయ సంఘం తపస్ బలపరిచిన ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో తపస్ జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయ ఉద్యోగ ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ వాద ఉపాధ్యాయ సంఘం తపస్ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు దేశభక్తి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు భోధన చేస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుందని అన్నారు. తపస్ లో వుండే ఉపాధ్యాయులు క్రమశిక్షణ కలిగిన వారని, వారు ప్రతి రోజు పాఠశాలకు వెళ్లి తరగతి గదిలో భోధన చేస్తారని, సెలవు పెట్టకుండా గైర్హాజరు కారని అన్నారు. తపస్ ఇచ్చిన మద్దతుతో తాను హైదరాబాదు రంగారెడ్డి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీగా విజయం సాధించానని అన్నారు. సూర్యాపేట జిల్లా లో ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు అందరూ పులి సరోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి జిల్లా నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో మూడు స్థానాలలో బిజెపి అభ్యర్థులు గెలవబోతున్నారని, ఉపాధ్యాయుల సమస్యల పై శాసనమండలిలో ప్రశ్నిస్తూ వారికి అండగా వుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి కేవలం 7.5% నిధులు కేటాయించిందని, జాతీయ సగటు 15% గా వుందని, అందులో సగం మాత్రమే తెలంగాణ లో కేటాయించారని

అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిఆర్ సి నివేదికను బయట పెట్టడం లేదని, డిఎలు పెంచడం లేదని, రిటైర్మెంట్ బెనిఫిట్లు ఇచ్చే పరిస్థితి లేకపోవడం వలన రిటైర్మెంట్ అయిన



ఉపాధ్యాయులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడి దేశ గౌరవాన్ని పెంచారని, ఏదేశం వెళ్లినా ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ కి రెడ్ కార్పెట్ పరచి స్వాగతం పలుతున్నారని అన్నారు.

ఈ సమావేశంలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ తాను గెలిస్తే ప్రభుత్వ పాఠశాలలో వసతుల కల్పన, మెరుగైన సౌకర్యాలు, ఆధునిక ల్యాబ్ ల ఏర్పాటు కు కేంద్రం నుండి నిధులు తీసుకుని వస్తానని అన్నారు. సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఇతర సిబ్బందికి బేసిక్ పే ఇవ్వడంతో పాటు వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగైన స్థితిలో వుందని, దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని అన్నారు.

ఈ సమావేశంలో తపస్ రాష్ట్ర అదనపు కార్యదర్శి తెలకలపల్లి పెంటయ్య మాట్లాడుతూ తపస్ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. తపస్ ఆధ్వర్యంలో 317 జివొ కు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఉద్యమం చేశామని ఆయన అన్నారు. నూతన జాతీయ విద్యావిధానం ద్వారా విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో మాజి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతా రెడ్డి, తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యామా రమేష్, మురళీధర్ రెడ్డి, చంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### విధుల పట్ల నిర్లక్ష్యం, జిల్లా యంత్రాంగం ఆదేశాల బేఖాతరు..

# గుర్రంపోడు తహసిల్దార్ జి.కిరణ్ కుమార్ సస్పెండ్

**నల్గొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25.( వార్త వేదిక సూర్య):**

విధుల పట్ల నిర్లక్ష్యం వహించడమే కాకుండా, జిల్లా యంత్రాంగం ఆదేశాలను బేఖాతరు చేసినందుకుగాను సెలవుల్లో ఉన్న గుర్రంపోడు తహసిల్దార్ జి. కిరణ్ కుమార్ ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులను జారీ చేశారు.

గుర్రంపోడ్ తహసిల్దార్ జి. కిరణ్ కుమార్ విజ్ఞప్తి మేరకు గత నెల 6 నుండి 16 వరకు జిల్లా కలెక్టర్ సెలవును మంజూరు చేశారు. అయితే సెలవు ముగిసిన అనంతరం జనవరి 17న విధులలో చేరవలసి ఉండగా, కిరణ్ కుమార్ విధులలో చేరకుండా సెలవును జనవరి 31 వరకు పొడిగించారు. ఆ తదుపరి మరోసారి ఫిబ్రవరి 1 నుండి ఫిబ్రవరి 28 వరకు



సెలవును పొడగించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం, రేషన్ కార్డులు, రైతు భరోసా తదితర పథకాల కింద లబ్ధిదారుల ఎంపికతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ జారీ చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కిరణ్ కుమార్ కు సెలవును మంజూరు చేయలేదు. ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకొని వెంటనే విధులలో చేరాలని కోరడంతో పాటు, జిల్లా యంత్రాంగం ఆదేశాలను బేఖాతరు చేసినందుకు గాను వివరణ ఇవ్వాలని కోరుతూ జి.కిరణ్ కుమార్ కు షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగింది. అయినప్పటికీ ఫిబ్రవరి 25 వరకు కిరణ్ కుమార్ విధులలో చేరకపోవడమే కాకుండా, ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం, స్పందించకపోవడం వల్ల ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలులో జిల్లా యంత్రాంగానికి తీవ్ర ఇబ్బందులు ఎదురైన నేపథ్యంలో సెలవులో ఉన్న గుర్రంపోడు తహసిల్దార్ జి. కిరణ్ కుమార్ ను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సస్పెన్షన్ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని, సస్పెన్షన్ కాలంలో సెలవు పై ఉన్న తహసిల్దార్ జి. కిరణ్ కుమార్ ముందస్తు అనుమతి లేకుండా కార్యస్థానం వదిలి వెళ్ళకూడదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

### భూ నిర్వాసితుల సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా...

# చండూర్ ఆర్డీవో శ్రీదేవికి వినతి పత్రం అందజేస్తున్న భూ నిర్వాసితులు

**నాంపల్లి ఫిబ్రవరి 25 న్యూస్ ( వార్త వేదిక సూర్యా):**

భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని చండూర్ ఆర్డీవో శ్రీదేవి అన్నారు. మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామపంచాయతీ లోని లక్ష్మాణపురం గ్రామంలో నిర్మిస్తున్న కిష్టరాయినిపల్లి ప్రాజెక్ట భూనిర్వాసితులు గత రెండు రోజులుగా పనులను అడ్డుకోగా మంగళవారం భూనిర్వాసితులతో తాసిల్దార్ కార్యాలయంలో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితులు రిజర్వాయర్ ప్రారంభ సమయంలో అప్పటి ప్రభుత్వం ఆర్ఆర్ ప్యాకేజ్ రూ.126100 ఇస్తా అని హామీ ఇచ్చి రూ.76100 మాత్రమే ఇచ్చిందని మిగతా ఐదు లక్షలు ఇవ్వాలన్న ఇవ్వాలని, ఇండ్ల సర్వేలో సర్వే చేయని ఇండ్లను మరలా సర్వే చేసి వారికి నష్టపరిహారం అందించాలన్నారు. 327 సర్వే నెంబర్లు లో ఉన్న



40 ఎకరాలకు సంబంధిత రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. 2017 నుంచి 2025 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఆర్ఆర్ ప్యాకేజీని అందించాలని డిమాండ్ చేశారు. చింతపల్లి మండలంలోని మదనాపురం గ్రామంలో ప్రతి కుటుంబానికి 350 గజాల ఇండ్ల స్థలాలను కేటాయించాలని ఆమెకు తెలిపారు ఈ సందర్భంగా ఆమె స్పందిస్తూ మీ యొక్క సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దేవా సింగ్, ఇరిగేషన్ అధికారులు సతీష్, శివ, భూ నిర్వాసితులు సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, బడిగా శ్రీనివాస్, గడ్డి వెంకటయ్య, దుగ్గి సంజీవ రెడ్డి, దేప ఈశ్వరెడ్డి, అంజయ్య, ఈశ్వర్ పాల్గొన్నారు

# మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కందిమల్ల నాగమణి రెడ్డి

### నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు,జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి.

### నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపిన నాగమణి రెడ్డ.

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య):**

నల్లగొండ జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కందిమల్ల నాగమణి రెడ్డిని నియమించారు. హైదరాబాదులోని గాంధీభవన్ లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు, జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి చేతుల మీదుగా ఈ మేరకు ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగమణి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మహిళా కాంగ్రెస్ పటిష్టత కోసం తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.



మహిళా కాంగ్రెస్ పార్టీ ఇచ్చే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తానని తెలిపారు.మహిళా కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళా కాంగ్రెస్ తరపున అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రోడ్లు,భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి, జిల్లా ఎంపీ,ఎమ్మెల్యేలు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు గారికి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కమిటీకి, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ గారికి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి గారికి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి గారికి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ గారికి, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## కూరేళ్లలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**చౌటుప్పల్, ఫిబ్రవరి (వార్త వేదిక సూర్య):** ఆత్మకూరు (ఎం) కూరెళ్ళ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నాడు స్వపరిపాల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎం ఈ ఓ గా నార్కట్ పల్లి ఉపేందర్, ప్రధానోపాధ్యాయులు గా నార్కట్ పల్లి జాస్మిత, ఉపాధ్యాయులు గా నందిత ,ఆద్య, హర్షిని ,అభిలాష్ ,ఉపేందర్ శివప్రసాద్ వివిధ హెూదాలో పనిచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్టా రమేష్,ఉపాధ్యాయులు మౌనిక ,ఆనంద్ పాల్గొన్నారు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శిని ఘనంగా సన్మానించిన సిపిఎం నాయకులు

**చౌటుప్పల్, ఫిబ్రవరి 25. (వార్త వేదిక సూర్య):** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత సమావేశం వలిగొండలో నిర్వహించడం




జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మంగళవారం సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యుడు గోశిక కరుణాకర్ ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా అవ్వా రీ రామేశ్వరి మున్సిపల్ నాయకులు బత్తుల దాసు బాతరాజు దశరథ బొడ్డు అంజిరెడ్డి ధర్మారెడ్డి చికూరి ఈదయ గౌడ్ చిలివేరు జంగయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## నిజాయితీని చాటుకున్న హెయిర్ కటింగ్ సెలూన్ యజమాని చికిలం మెట్ల అశోక్

**చిట్యాల, ఫిబ్రవరి 25. (వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ కు చెందిన గుర్రం గణేష్ అనే వ్యక్తి సోమవారం చిట్యాల ఫంక్షన్ కి వచ్చిన సందర్భంలో పూజిత హెయిర్ కటింగ్ సెలూన్ లో షేవింగ్ చేసుకున్న సందర్భంలో చేతి బ్రాస్లెట్ మూడున్నర లక్షల విలువ చేసే




వస్తువు షాపులో పడిపోవడంతో ఆ షాపు యజమాని చికిలం మెట్ల అశోక్ తీసి భద్రపరిచి ఈరోజు వారికి వారి కుటుంబ సభ్యులకు చేతికి అందించి తన నిజాయితీని చాటుకున్నాడు. హెయిర్ కటింగ్ యజమాని అశోక్ నీ ప్రశంసిస్తూ పలువురు అభినందించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

### - జేఏసీ ప్రకటన

**సంగారెడ్డి(గుమ్మడిదల),ఫిబ్రవరి 25. (వార్త వేదిక సూర్య):** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోనీ ప్యారా నగర్ లో డంపు యార్డు ఏర్పాటు కు వ్యతిరేకంగా కొనసాగుతున్న నిరసనలకు రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది. ఇప్పటికే



జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన నిరసన కార్యక్రమాలు ఉధృతంగా కొనసాగుతుండగా ఎమ్మెల్సీ ఎన్నికలను జేఏసీ పిలుపుతో అఖిలపక్ష నాయకులు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఏకాభిప్రాయంతో బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో ఎన్నికల్లో ఓటు వేయకూడదు అని వెల్లడించారు. ప్రభుత్వం తమ న్యాయబద్ధమైన సమస్యను పరిష్కరించే వరకు ఈ పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జేఏసీ కమిటీ నాయకులు సభ్యులు అఖిలపక్ష పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ గ్రోవ్ యందు గ్రాండ్‌గా కల్చరల్ ఫెస్ట్

**చౌటుప్పల్, ఫిబ్రవరి (వార్త వేదిక సూర్య):** గ్రీన్ గ్రోవ్ పాఠశాల దశమ వార్షికాలు పూర్తిచేసుకుని 11వ సంవత్సరంలోకి అడిగిడుతున్న వేళ 24 ఫిబ్రవరి2025 సోమవారం రోజున ఎస్ఎం రెడ్డి గార్డెన్స్ చౌటుప్పల యందు గ్రాండ్‌గా కల్చరల్ ఫెస్ట్ నిర్వహించబడినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ లక్ష్మీకాంత్ రెడ్డి గారు జనరల్ సెక్రెటరీ




ధర్మ జాగరణ షా సంయోజక్ , మండల విద్యాధికారి శ్రీ గురువా రావు , ప్రముఖ సినీ సీరియల్ కళాకారిని శ్రీమతి రాగిణి , ప్రముఖ సినీ ఆర్టిస్ట్ శ్రీ వేణు శ్రవణ్ , అనిల్ రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ సలహాదారు బండి అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ కాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యా విధానం ఏ విధంగా ఉందో తెలియజేస్తూ, విద్యార్థులకు కేవలం మార్కులతో కూడిన భట్టి చదువు అవసరం లేదని విలువలతో కూడినటువంటి విద్యను అందించాల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలియజేశారు.

ప్రాశ్చాత్య సంస్కృతులు భారత సంస్కృతి పై దాడి చేస్తున్నాయని వాటి నుండి తమ పిల్లలను కాపాడు కుంటూ తల్లిదండ్రులు మెలగాలని విద్యార్థుల ఎదుగు దలలో తల్లి పాత్ర ప్రముఖమైనదని తెలియజేశారు. శివాజీని తీర్చిదిద్దిన తల్లి జిజియా బాయ్ లాగా ప్రతి తల్లి ఉండాలని ఆశించారు. వారు ఉపన్యసించిన సత్వర్తన రీతులు కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులను విద్యార్థులను ఎంతో ఆకట్టుకున్నది సినీనటి రాగిణి గారు మాట్లాడుతూ పాఠశాల వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అమోఘంగా ఉన్నాయని తెలిపారు అదేవిధంగా శ్రీమతి రాగిణి గారు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం వీక్షకులను పరవశులను చేసింది. ఎంఈఓ గురువారెడ్డి మాట్లాడుతూ రాబోయే పరీక్షలకు




సిద్ధంగా ఉండాలని ఒత్తిడి లేని విద్యతోనే విజయాలు సాధ్యమని తెలియ జేశారు. వ్యాఖ్యాత ఆర్టిస్ట్ శ్రీ వేణు శ్రవణ్ అందరినీ అలరించే విధంగా తన మాటలతో ఆకట్టుకుంటూ కార్యక్రమాన్ని విజయతీరాలకు చేర్చారు, బండి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ యొక్క లక్ష్యం లాభాపేక్ష కాదని విద్యార్థులకు ఉన్నతమైనటువంటి చక్కని విద్యను అందించాలన్నదే అని తెలియజేశారు. గ్రీన్ గ్రోవ్ పాఠశాలల చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

చక్కనైన వేషధారణతో చిన్నారుల అద్భుతమైన నృత్యాలతో ప్రాంగణమంతా కనుల పండుగగా మైమరిపించే విధంగా మారిపోయింది. గ్రీన్ గ్రోవ్ పాఠశాలల డైరెక్టర్ ఎస్ లక్ష్మీ కల్చరల్ ఫెస్ట్ కార్య క్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయుటలో సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు.




## భువనగిరి ఎస్టీ పోస్ట్‌మెట్రిక్ హాస్టల్‌లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**- హాస్టల్ వార్డెన్ విజయలక్ష్మిను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ**

**- గతంలో నోటీసులు ఇచ్చిన మారని తీరు**

**- విధినిర్వహణలో నిర్లక్ష్యం వల్లే సస్పెండ్ చేసినట్లు వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 25(వార్త వేదిక):** భువనగిరి ఎస్టీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎస్టీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ వార్డెన్ విజయలక్ష్మి ని సస్పెండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో షోకాజ్ నోటీస్ ఇచ్చిన పనితీరు మారకపోవడంతో వార్డెన్ పై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరుకు మాత్రమే కొత్త మెనూ చూపిస్తూ పాత మెనూను పాటించటం జరుగుతుందని గుర్తించారు. మెనూ పాటించటం లేదని జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతం లో కలెక్టర్ సందర్శించినప్పుడు విద్యార్థినిలు స్టడీ చైర్ మరియు రైటింగ్ ప్యాడ్స్ కావాలని కోరారు. వెంటనే వాటిని మరుసటి రోజే విద్యార్థినిలకు అందజేశారు. హాస్టల్ ముందు డ్రైన్ లేక ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు మరియు పనులు పూర్తి చేశారు. డ్రైన్ పనులు పూర్తి అయినందుకు విద్యార్థినిలు కలెక్టర్ కి ధన్యవాదాలు తెలియజేశారు. హాస్టల్‌లో కొన్ని పోటీ పరీక్షల చదువుకోవడానికి సంబంధించిన పుస్తకాలు కావాలని విద్యార్థినిలు కలెక్టర్ ని కోరారు. రెండు రోజులో ఏర్పాటు చేస్తానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇంగ్లీష్ టు తెలుగు డిక్షనరీ



అందరి దగ్గర ఉండాలని చూచించి, వాటిని రెండు రోజులో పంపిస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలో ఏ హాస్టల్ లో అయినా మెనూ పాటించక పోయినా, నాణ్యమైన శు చికరమైన భోజనాని పెట్టక పోయినా సంబంధిత అధికారుల పై కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు.

## పడమటి సోమారంలో లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**- హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య):** బీబీనగర్ మండలం, పడమటి సోమవారం గ్రామంలోని లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం లింగ బసవేశ్వర స్వామి దర్శనం చేసుకుంటాం, గత 12 సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో 27 లక్షల రూపాయలు ఈ యొక్క ఆలయానికి తీసుకురావడం జరిగిందని, ఇంత పెద్ద గుడి గ్రామస్తుల సహకారం తో ఇక్కడున్న పెద్దలంతా సహకారంతో ఇంత పెద్ద గుడిని అభివృద్ధి చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకం హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



ఆలయ కమిటీ దేవాలయ చైర్మన్ సంధిగారి బస్వయ్య, ధర్మకర్తలు ఆలేటి బలరాం రావు, ఆల్వ గోపాల్ రెడ్డి, వంటల శ్రీశైలం యాదవ్, నడికుడి వెంకటేష్, కొమ్మగోని భాస్కర్ గౌడ్, గోరుకంటి సుజాత, కొలను దేవేందర్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, పంజాల సురేష్ గౌడ్, యాదగిరిగుట్ట మాజీ ధర్మకర్త గుంటిమీది బాగ్యమ్మ దయాకర్, పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్, వల్లపు విజయ్, మోతే మనోహర్, నాగారం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## యస్‌జిఫ్ నూతన సెక్రెటరీ దశరథ రెడ్డిని సన్మానించిన యన్ వై ఎం సభ్యులు

**ఆత్మకూరు ఎం. ఫిబ్రవరి 26 వార్త వేదిక సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ ఎన్నికైన అత్మకూరు ఎం మండల కేంద్రానికి చెందిన ఫిజికల్ డైరెక్టర్ కందడి దశరథ రెడ్డిని సన్మానించిన నేతాజీ యువజన మండలి మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్, దొంతరబోయిన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





## నిమ్మనగోటి జోజికి సన్మానం

మోత్కూరు: ఫిబ్రవరి 25( వార్త వేదిక సూర్య) అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన నిమ్మనగోటి జోజిని మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిప్పలపల్లి బాలు, మాజీ ఉప సర్పంచ్ గూడ శ్రీను,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, వేముల బిక్షం, తోట వెంకన్న, చిత్తలూరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్

**ఆత్మకూర్ యం, (వార్త వేదిక సూర్య):** రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన అన్న దమ్ములు గూడూరు చంద్రశేఖర్ (32), మత్యగిరి (30) రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారి పార్థివ దేహాలపై పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు. మృతుల కుటుంబాలను ఆదుకుంటా మని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రలోభాలకు తెరలేపిన అభ్యర్థులు - తాయిలాలను తిరస్కరించాలి

**ఉపాధ్యాయ, అధ్యాపకులకు టిఎస్ యుటిఎఫ్ పిలుపు.**

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25. (వార్త వేదిక సూర్య):** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగియడంతో కొందరు అభ్యర్థులు ప్రలోభాలకు తెరతీశారు. ఓటర్లకు నగదు పంపిణీ మొదలుపెట్టారు. ఒక అభ్యర్థి పక్షాన గుర్తుతెలియని వ్యక్తులు నల్లగొండ జిల్లా ప్రాంత ఉపాధ్యాయులకు రూ 2000 ఫోన్ పే చేసి పూలు అని మెసేజ్ పంపారు. కొందరు ఓటర్లు వాటిని తిరస్కరించి వాపసు చేశారు. మరొక ప్రముఖ సంఘం అభ్యర్థి పక్షాన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ 1000, ఖమ్మంలో రూ 2000, మహబూబాబాద్ జిల్లాలో రూ 5000 పంపిణీ చేసినట్లు సమాచారం. అధికార పార్టీ అధికార ప్రతినిధి అని చెప్పుకునే అభ్యర్థి పక్షాన కొన్ని పాఠశాలల్లో ఓటరుకు రూ 2000 చొప్పున పంపిణీ చేసినట్లు తెలిసింది. జాతీయ పార్టీ తరపున ఇంటింటికి రూ 2 నుండి 5 వేలు పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది. పలువురు ఉపాధ్యాయులు నగదు తీసుకోకుండా తిరస్కరించారు. వారిని అభినందిస్తున్నాము.

పోటీలో ఉన్న అభ్యర్థులు తాము దిగజారి ఉపాధ్యాయుల విలువను దిగజార్చడం పట్ల టిఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాసా చారి, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు తాము చేసిన సేవలను వివరించి ఓట్లడగటం కాకుండా డబ్బు పంపిణీ చేసి గెలవాలనుకోవటాన్ని తీవ్రంగా టిఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఎన్నికల కమిషన్ డబ్బు పంపిణీని అడ్డుకోవాలని, పంపిణీ చేసే అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇలా డబ్బుతో ఓట్లను కొనే అభ్యర్థులకు మేధావి వర్గమైన ఉపాధ్యాయులు తగిన విధంగా బుద్ధి చెప్పాలని, ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడాలని నల్లగొండ జిల్లా కమిటీ కోరుతుంది.

## ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి. ముదిగొండ మురళీకృష్ణ.**

**నాంపల్లి ఫిబ్రవరి 25 న్యూస్ (వార్త వేదిక సూర్యా):** హాస్టల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం మండల కేంద్రంలో గల ఎస్సీ బాలుర



వసతిగృహాన్ని సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ అధ్వానంగా తయారయ్యాయని, విద్యార్థులకు కావాల్సినటువంటి మంచినీరు,మరుగుదొడ్లు,సౌకర్యాలు సరిగా లేవని, సొంత భవనాలు ఉన్నటువంటి హాస్టల్స్ అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్ లో ఖాళీగా ఉన్నటువంటి వార్డెన్,కుక్, వాచ్ మెన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నేపాక అనిల్, వెంకటేష్,మహేష్ తదితరులు ఉన్నారు.

## ప్యారా నగర్ డంపుయార్డ్ రద్దు చేయాలి

**- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రామయ్య**

**- జెఏసి నాయకులు మల్లేశం గౌడ్**

**సంగారెడ్డి,ఫిబ్రవరి 25. (వార్త వేదిక సూర్య):** సంగారెడ్డి లో సుందరయ్య భవన్ లో కార్యక్రమంలో ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సిఐటియు, జేఏసీ నాయకులు మాట్లాడుతూ గుమ్మడిదల మండలం నల్లవల్లి/ ప్యారా నగర్ డంపింగ్ యార్డ్ తో ప్రజల జీవితాలు ప్రమాదం బారిన పడే అవకాశం ఉందని, పర్యావరణం పూర్తి




స్థాయిలో దెబ్బతింటుందని, మనిషి మనుగడ దెబ్బ తినే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. డంప్యాడ్ వల్ల భూగర్భ జలాలు, వాయు కాలుష్యం పూర్తిగా విస్తరిస్తే , దానివల్ల ప్రతి జీవి అనారోగ్య రోగ బారిన పడతారని అన్నారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు డంపు యార్డు వ్యతిరేక పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాలు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# “శివ”నామస్మారణమే “మహా శివరాత్రి”



## - భక్తులకి బాధలు తీర్చే దేవుడా

**మహా శివరాత్రి సందర్భంగా... భక్తులకు శుభాకాంక్షలతో**

మహాశివరాత్రి హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండగ. ఇది శివ, పార్వతుల వివాహం జరిగిన రోజు, ఈ రోజు రాత్రి శివుడు తాండవం చేసే రోజుగా ప్రసిద్ధి. హిందువుల క్యాలండర్ ప్రకారం ప్రతి నెలలో వచ్చే శివరాత్రిని మాస శివరాత్రి అంటారు. కానీ శీతాకాలం చివర్లో వేసవి కాలం ముందు మాఘ మాసంలో (ఫిబ్రవరి లేదా మార్చి) వచ్చే రోజుని మహాశివరాత్రి అంటారు.

### ప్రాశస్త్యం

హిందువుల పండుగలలో మహాశివరాత్రి ప్రశస్తమైనది. ప్రతీ ఏటా మాఘ బహుళ చతుర్దశి నాడు చంద్రుడు శివుని జన్మ నక్షత్రమైన ఆరుద్ర యుక్తుడైనప్పుడు వస్తుంది. శివుడు ఈ రోజే లింగాకారంగా ఆవిర్భవించాడని శివపురాణంలో వింటూ ఉంటాము. సంవత్సరంలో పన్నెండు శివరాత్రులలో మహా శివరాత్రి అత్యంత కీలకమైంది.

### బిల్వార్చన

ఈ పండుగ ప్రధానంగా బిల్వ ఆకులు శివుడికి, సమర్పణల ద్వారా జరుపుకుంటారు. ఒక రోజంతా ఉపవాసం, రాత్రి అంతా జాగరణ చేస్తారు. ఇది శివ భక్తులకు అత్యంత పర్వదినం. ఆ రోజున శివభక్తులు తెల్లవారుజామున లేచి, స్నానం చేసి, పూజలు చేసి, ఉపవాసం ఉండి రాత్రి అంతా జాగరణము చేసి మరునాడు భోజనం చేస్తారు. రాత్రంతా శివ పూజలు, అభిషేకములు, అర్చనలు, శివలీలా కథాపారాయణలు జరుపుతారు. అన్ని శివక్షేత్రాలలో ఈ ఉత్సవాలు గొప్పగా నిర్వహిస్తారు. పూర్వం శ్రీశైలం క్షేత్రంలో జరిగే ఉత్సవమును పాల్కురికి సోమనాథుడు పండితారాధ్య చరిత్రములో విపులంగా వర్ణించాడు. శైవులు ధరించే భస్మము/విభూతి తయారుచేయటానికి అదే రోజు పవిత్రమైనదని భావిస్తారు. రోజు అంతా భక్తులు “ఓం నమః శివాయ”, శివ యొక్క పవిత్ర మంత్రం పఠిస్తారు.

### ఆధ్యాత్మిక శక్తి

తపస్సు, యోగ, ధ్యానం వాటి అభ్యాసంతో క్రమంగా, వేగంగా జీవితం యొక్క అత్యధికంగా మంచిని చేరటానికి, ముక్తి పొందడానికి నిర్వహిస్తారు. ఈ రోజు, ఉత్తర ధ్రువం లోని గ్రహ స్థానాలు అంతా బలమైనవిగా ఉత్ప్రేరకాలు చర్యతో ఒక వ్యక్తి ఎక్కువ సులభంగా అతని లేదా ఆమె ఆధ్యాత్మిక శక్తి పెంచడానికి సహాయంగా ఉంటాయి.

### విదేశాలలో మహాశివరాత్రి

నేపాల్ లో, కోట్లాది హిందువుల ప్రఖ్యాత పశుపతినాథ్ ఆలయం వద్ద ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి కలిసి శివరాత్రికి హాజరు అవుతారు. వేలాది భక్తులు కూడా ప్రముఖ నేపాల్ శివ శక్తి పీఠము వద్ద మహాశివరాత్రికి హాజరై పండుగ జరుపుకుంటారు. ట్రినిడాడ్, టొబాగోలో, దేశవ్యాప్తంగా వేలాది హిందువులు 400 పైగా ఆలయాల్లో పవిత్రమైన మహాశివరాత్రి రోజు రాత్రి శివుడికి ప్రత్యేక అభిషేకాలు చేస్తారు. మహాశివరాత్రి రోజు పశుపతినాథ్ దేవాలయం నేతి దీపపు కుందులతో కన్నులపండుగా ఉంటుంది. వేలాది భక్తులు శివరాత్రి రోజు బాగమతి నదిలో స్నానము చేసి, శివరాత్రి పండుగ జరుపుకొంటారు.

### మధ్య భారతదేశంలో మహా శివరాత్రి

మధ్య భారతదేశం శివ అనుచరులు పెద్ద సంఖ్యలో ఉంటారు. మహాకాళేశ్వర్ దేవాలయం, ఉజ్జయినీ పేరున స్వామి శివుడు వేంచేసిన పవిత్ర అత్యంత ప్రాచుర్యం పొందిన దేవాలయాల్లో ఒకటి. ఇక్కడికి శివ భక్తులు పెద్ద సమూహాములతో మహా శివరాత్రి రోజున ప్రార్థనలు చేయడానికి ప్రతి సంవత్సరం చేరుకుంటారు. జబల్పూర్ నగరంలో తిల్వారా ఘాట్, రెండు ఇతర ప్రదేశాలు అయిన జియోనార గ్రామంలో మఠం ఆలయం, సియోనీ పేరున, పండుగను చాలా మతపరమైన ఆనందంతో జరుపుకుంటారు.

### దక్షిణ భారతదేశంలో మహాశివరాత్రి



మహా శివరాత్రి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, తమిళనాడు అన్ని దేవాలయాలు విస్తృతంగా జరుపుకుంటారు. శివ మొదటి ఆది గురువుగా భావిస్తారు. శివుడు నుండి యోగ సంప్రదాయం ఉద్భవించింది. సంప్రదాయం ప్రకారం, మానవ వ్యవస్థలో శక్తి సహజంగా, సైద్ధాంతికంగా ఉంది, ఆ శక్తి పెంపొందేందుకు ఈ రాత్రి శక్తివంతమైన గ్రహ స్థానాలు అటువంటివి ఉన్నాయి. రాత్రి అంతా [illegible] (జాగరూకత), మెలుకువగా ఉన్న ఒక వ్యక్తి, శారీరక ప్రయోజనకరంగా, ఆధ్యాత్మికంగా క్షేమాన్ని పొందుతాడని చెబుతారు. ఈ రోజు, అటువంటి శాస్త్రీయ సంగీతం, నృత్యం వంటి వివిధ రంగాలలో నుండి కళాకారులు మొత్తం రాత్రి అంతా జాగారం చేస్తారు.

## శివుడు ఇతర సంప్రదాయ ఆరాధన

### ద్వాదశ జ్యోతిర్లింగాలు

పన్నెండు జ్యోతిర్లింగాలు (కాంతి లింగములు), శివుడు పవిత్రమైన పుణ్య క్షేత్రాలు, ఇవన్నీ ఆరాధన కేంద్రాలు (గుడిలు) ఉన్నాయి. వారు స్వయంభూలింగాలు 'గా పిలుస్తారు. ఈ లింగములు ఈ ప్రాంతాల్లో తమకు తాము పుట్టుకొచ్చాయి అని అర్థం, దేవాలయాలు తర్వాత కట్టబడ్డాయి.

### లింగ ఉద్భవ కాలం

లింగోద్భవ వేళ మహా శివరాత్రి రోజున, నిశితా కాలం శివ పూజ అనుసరించుటకు అనువైన సమయం. శివుడు లింగ రూపంలో భూమి మీద కనిపించింది, నిశితా కాలం జరుపుకుంటారు. ఈ రోజున, అన్ని శివాలయాలు లో, అత్యంత పవిత్రమైన లింగోద్భవ పూజ నిర్వహిస్తారు.

### పురాణ గాథలు

మహా శివరాత్రి గురించి స్కాంద పురాణం, లింగ పురాణం, పద్మ పురాణాలతో సహా అనేక పురాణాలలో ప్రస్తావించబడింది. ఈ మధ్యయుగపు శైవ గ్రంథాలు ఈ పండుగను వివిధ రకాలుగా వర్ణించాయి. వీటిలో ఉపవాసం, శివుని చిహ్నంగా భావించే శివలింగానికి పూజలు చేయడం వంటివి ఉన్నాయి.

వివిధ పురాణాలు మహా శివరాత్రి యొక్క ప్రాముఖ్యతను వివరిస్తాయి. శైవ సంప్రదాయంలో ఒక పురాణం ప్రకారం, సృష్టి, స్థితి, లయ కారకుడైన శివుడు తాండవం చేసే రాత్రి ఇది. స్తోత్రాలు, శైవ గ్రంథాల పఠనం, భక్తుల కోరస్ ఈ విశ్వ నృత్యంలో చేరి, ప్రతిచోటా శివుని ఉనికిని గుర్తు చేస్తుంది. మరొక పురాణం ప్రకారం, ఇది శివుడు మరియు పార్వతి వివాహం చేసుకున్న రాత్రి అని, వేరొక పురాణం ప్రకారం శివరాత్రి అనేది సంవత్సరానికొకసారి శివలింగాన్ని పూజించడం, గతంలో చేసిన పాపాలను ప్రక్షాళన చేసుకోవడానికి, పుణ్యమార్గంలో జీవించి కైలాసాన్ని చేరుకోవడం అని, క్షీరసాగర మథన సమయంలో ఉద్భవించిన హాలాహలాన్నుంచి ప్రపంచాన్ని కాపాడటం కోసం శివుడు దాన్ని సేవించి కంఠంలో దాచుకుని నీలకంఠుడనే పేరు పొందిన రాత్రి ఇది అని అంటూ ఉంటారు.

ఈ పండుగ రోజు జరిగే నృత్య సంప్రదాయానికి చారిత్రక మూలాలు ఉన్నాయి. కోణార్క్, ఖజురహో, పట్టడకల్, మోధేరా, చిదంబరం వంటి ప్రధాన హిందూ దేవాలయాలలో వార్షిక నృత్య ఉత్సవాలకు మహా శివరాత్రి చారిత్రాత్మకమైన సమ్మేళనంగా పనిచేసింది. ప్రదర్శిత కళల గురించి నాట్యశాస్త్రం అనే పురాతన గ్రంథంలో పేర్కొన్న అనేక ముద్రలు శిల్పాల రూపంలో చెక్కబడిన చిదంబరం ఆలయంలో ఈ కార్యక్రమాన్ని నాట్యాంజలి అని పిలుస్తారు. ఖజురహో శివాలయాలలో, మహా శివరాత్రి నాడు జరిగే ఒక ప్రధాన నృత్యోత్సవం, ఆలయ సముదాయం చుట్టూ మైళ్ల దూరం విడిది చేసిన శైవ యాత్రికులు, 1864లో అలెగ్జాండర్ కన్నింగ్‌హామ్ గ్రంథస్తం చేశాడు.

### ప్రళయం

మహా ప్రళయ కాలంలో సర్వ లోకాలు సముద్ర నీరుతో నిండి ఉన్నప్పుడు పార్వతి దేవి మహా ప్రళయ అనంతరం మళ్ళీ జీవులని, జీవ శక్తిని పెపొందించే నిమిత్తం తన భర్త శివుడు ప్రార్థించారని మరో కథ. శివుడి ద్వారా తీసుకురాబడిన ప్రళయం నుండి జీవాలను (నివసిస్తున్న ఆత్మలు) రక్షించేందుకు బంగారం దుమ్ము విత్తనం వంటి కణాలులో మైనపు ముద్దలతో ఉండిపోయేవిధంగా పార్వతి దేవత ప్రార్థించారు.

### వివాహం

మహా శివరాత్రి నాడు పార్వతి దేవికి, శివునికి వివాహం జరిగిన రోజుగా శివరాత్రి అంటూ ఉంటారు.

### శివుడు ఇష్టమైన రోజు

భూమి యొక్క సృష్టి పూర్తి అయిన తరువాత, భక్తులు, ఆచారాలు పాటిస్తూ కొలిచే రోజు అని అందుకే ఈ రోజు శివునికి ఇష్టమైన రోజుగా భావిస్తారు.

మహాశివ రాత్రి మహాత్మ్య వృత్తాంతం శివ పురాణములోని విద్యేశ్వర సంహితలో చెప్పబడింది. గంగా యమునా సంగమ స్థానమైన ప్రయాగలో (నేటి అలహాబాదు) ఋషులు సత్రయాగం చేస్తున్నసమయంలో



రోమర్షణమహర్షి అని పేరు గాంచిన సూతమహర్షి అక్కడకు వస్తాడు. అలా వచ్చిన సూతమహర్షికి అ ఋషులు నమస్కరించి సర్వోత్తమమైన ఇతిహాస వృత్తాంతాన్ని చెప్పమనగా అతను తన గురువైన వేదవ్యాసుడు తనకు చెప్పిన గాథను వివరించడం ప్రారంభిస్తాడు

అప్పుడు మందర పర్వతం మీద బ్రహ్మ కుమారుడైన సనత్ కుమారుడు తనకు, నందికేశ్వరునికి మధ్య జరిగిన సంవాదాన్ని వ్యాసునికి చెప్పగా, వ్యాసుడు సూతునికి చెప్పిన వృత్తాంతాన్ని సత్రయాగంలో ఋషులకు చెబుతాడు. సనత్కుమారుడు నందికేశ్వరుడిని శివుని సాకారమైన మూర్తిగా, నిరాకారుడైన లింగంగా పూజించడానికి సంబంధించిన వృత్తాంతాన్ని చెప్పమంటాడు. దానికి సమాధానంగా నందికేశ్వరుడు ఈ వృత్తాంతాన్ని చెబుతాడు.

### బ్రహ్మ, విష్ణువుల యుద్ధం

విద్యుద్దీపపు కాంతుల్లో నటరాజ స్వరూపుడైన పరమశివుడు ఒకప్పుడు ప్రళయ కాలం సంప్రాప్తము కాగా మహాత్ములగు బ్రహ్మ, విష్ణువులు ఒకరితో ఒకరు యుద్ధానికి దిగారు. ఆ సమయంలోనే మహాదేవుడు లింగరూపంగా ఆవిర్భవించాడు. ఒకప్పుడు బ్రహ్మ అనుకోకుండా వైకుంఠానికి వెళ్ళి, శేషయ్యపై నిద్రిస్తున్న విష్ణువును చూసి, “నీవెవరవు, నన్ను చూసి గర్వముతో శేషయ్యపై పడుకున్నావులే, నీ ప్రభువును వచ్చి ఉన్నాను నన్ను చూడు. ఆరాధనీయుడైన గురువు వచ్చినప్పుడు గర్వించిన మూఢుడికి ప్రాయశ్చిత్తం విధించబడుతుంది అని అంటాడు. ఆ మాటలు విన్న విష్ణువు బ్రహ్మను ఆహ్వానించి, ఆసనం ఇచ్చి, “నీచూపులు ప్రసన్నంగా లేవేమి?” అంటాడు. దానికి సమాధానంగా బ్రహ్మ “నేను కాలముతో సమానమైన వేగం తో వచ్చాను. పితామహుడను. జగత్తును, నిన్ను కూడా రక్షించేవాడను” అంటాడు.

ఈ విధంగా బ్రహ్మ విష్ణువు ఒకరితోనొకరు సంవాదము లోనికి దిగి, చివరికి యుద్ధసన్నద్ధులౌతారు. బ్రహ్మ హంస వాహనం పైన, విష్ణువు గరుడ వాహనం పైన ఉండి యుద్ధాన్ని ఆరంభిస్తారు. ఈ విధంగా వారివురు యుద్ధం చేస్తూ ఉండగా దేవతలు వారివారి విమానాలు అధిరోహించి వీక్షిస్తుంటారు. బ్రహ్మ, విష్ణువుల మధ్య యుద్ధం అత్యంత ఉత్కంఠతో జరుగుతూ ఉంటే వారు ఒకరి వక్షస్థలం పై మరొకరు అగ్నిహోత్ర సమానమైన బాణాలు సంధించుకొన సాగారు. ఇలా సమరం జరుగుతుండగా, విష్ణువు మాహేశ్వరాస్త్రం, బ్రహ్మ పాశుపతాస్త్రం ఒకరిమీదకు ఒకరు సంధించుకొంటారు. ఆ అస్త్రాలను వారు సంధించిన వెంటనే సమస్త దేవతలకు భీతి కల్గుతుంది. ఏమీ చేయలేక, దేవతలందరు శివునికి నివాసమైన కైలాసానికి బయలు దేరుతారు. ప్రమథగణాలకు నాయకుడైన శివుని నివాసస్థలమైన కైలాసంలో మణులు పొదగబడిన సభా మధ్యలో ఉమాసహితుడై తేజస్సుతో విరాజిల్లుతున్న మహాదేవునికి పరిచారికలు శ్రద్ధతో వింజామరలు వీచుతుంటారు. ఈ విధంగా నున్న ఈశ్వరునికి దేవతలు ఆనందబాష్పాలతో శస్త్రంగం ప్రణమిల్లుతారు. అప్పుడు ప్రమథ గణాలచేత శివుడు దేవతలను దగ్గరకు రమ్మని అహ్వానిస్తాడు. అన్ని విషయాలు ఎరిగిన శివుడు దేవతలతో “బ్రహ్మ, విష్ణువుల యుద్ధము నాకు ముందుగానే తెలియును. మీ కలవరము గాంచిన నాకు మరల చెప్పినట్లైనది అంటాడు. బ్రహ్మ, విష్ణువులకు ప్రభువైన శివుడు సభలో ఉన్న వంద ప్రమథ గణాలను యుద్ధానికి బయలుదేరమని చెప్పి, తాను అనేక వాద్యములతో అలంకారములతో కూడిన వాహనం పై రంగు రంగుల ధ్వజముతో, వింజామరతో, పుష్పవర్షముతో, సంగీతము నాట్యమాడే గుంపులతో, వాద్య సముహంతో, పార్వతీదేవితో బయలుదేరుతాడు. యుద్ధానికి వెళ్ళిన వెంటనే వాద్యాల ఘోషను ఆపి, రహస్యంగా యుద్ధాన్ని తిలకిస్తాడు. మాహేశ్వరాస్త్రం, పాశుపతాస్త్రం విధ్వంసాన్ని సృష్టించబోయే సమయంలో శివుడు అగ్ని స్తంభ రూపంలో ఆవిర్భవించి ఆ రెండు అస్త్రాలను తనలో ఐక్యం చేసుకొంటాడు. బ్రహ్మ, విష్ణువులు ఆశ్చర్య చకితులై ఆ స్తంభం యొక ఆది, అంతం కనుగొనడం కోసం వారివారి వాహనాలతో బయలు దేరుతారు. విష్ణువు అంతము కనుగొనుటకు వరాహరూపుడై, బ్రహ్మ ఆది తెలుసుకొనుటకు హంసరూపుడై బయలు దేరుతారు. ఎంతపోయినను అంతము తెలియకపోవడం వల్ల విష్ణుమూర్తి వెనుకకు తిరిగి బయలుదేరిన భాగానికి వస్తాడు. బ్రహ్మకు పైకి వెళ్ళే సమయంలో మార్గమధ్యంలో కామధేనువు క్రిందకు దిగుతూను, ఒక మొగలి పువ్వు (బ్రహ్మ, విష్ణువు ల సమరాన్ని చూస్తూ పరమేశ్వరుడు నవ్వినప్పుడు ఆయన జటాజూటం నుండి జారినదే ఆ మొగలి పువ్వు క్రింద పడుతూనూ కనిపించాయి. ఆ రెంటిని చూసి బ్రహ్మ ‘నేను ఆది చూశాను అని అసత్యము చెప్పండి. ఆపత్కాలమందు అసత్యము చెప్పడము ధర్మ సమ్మతమే” అని చెప్పి కామధేనువు తోను, మొగలి పువ్వుతోను ఒడంబడిక చేసుకొంటాడు. వాటితో ఒడంబడిక చేసుకొన్న తరువాత బ్రహ్మ తిరిగి స్వస్థానానికి వచ్చి, అక్కడ దస్సి ఉన్న విష్ణువుని చూసి, తాను ఆదిని చూశానని, దానికి సాక్ష్యం కామధేనువు, మొగలి పువ్వు అని చెబుతాడు. అప్పుడు విష్ణువు ఆ మాటను నమ్మి బ్రహ్మకి షోడశోపచారా లతో పూజ చేస్తాడు. కాని,శివుడు ఆ రెండింటిని వివరము అడుగగా, బ్రహ్మ స్తంభం ఆదిని చూడడం నిజమేనని మొగలి పువ్వు చెపుతుంది. కామధేనువు మాత్రం నిజమేనని తల ఊపి, నిజం కాదని తోకను అడ్డంగా ఊపింది. జరిగిన మోసాన్ని తెలుసుకున్న శివుడు కోపోద్రిక్తుడైనాడు. మోసము చేసిన బ్రహ్మను శిక్షించడంకోసం శివుడు అగ్ని లింగ స్వరూపం నుండి సాకారమైన శివుడిగా ప్రత్యక్షం అవుతాడు. అది చూసిన విష్ణువు, బ్రహ్మ సాకారుడైన శివునకు నమస్కరిస్తారు. శివుడు విష్ణువు సత్యవాక్యానికి సంతసించి ఇకనుండి తనతో సమానమైన పూజా కైంకర్యాలు విష్ణువు అందుకొంటాడని, విష్ణువుకి ప్రత్యేకంగా క్షేత్రాలు ఉంటాయని ఆశీర్వదిస్తాడు.

శివుడు బ్రహ్మ గర్వము అణచడానికి తన కనుబొమ్మల నుండి భైరవుడిని సృష్టించి పదునైన కత్తితో ఈ బ్రహ్మను శిక్షించుము అని చెబుతాడు. ఆ భైరవుడు వెళ్లి బ్రహ్మ పంచముఖాలలో ఏ ముఖము అయితే అసత్యము చెప్పిందో ఆ ముఖాన్ని పదునైన కత్తితో నరికి వేస్తాడు. అప్పుడు మహావిష్ణువు శివుడి వద్దకు వెళ్లి, పూర్వము ఈశ్వర చిహ్నంగా బ్రహ్మకు ఐదు ముఖాలు ఇచ్చి ఉంటివి. ఈ మొదటి దైవము అగు బ్రహ్మను ఇప్పుడు క్షమించుము అన్నాడు. ఆ మాటలు విన్న శివుడు శరణు జొచ్చిన బ్రహ్మను పిల్లవానిని తప్పుడు చేతకై దండించి తప్పు తెలుసుకొన్న తరువాత కారుణ్యమును ప్రకటించిన తండ్రిలా ఉద్దేశించి గొప్ప వరమును ప్రసాదించెను. బ్రాహ్మణి క్షమించి, “ఓ బ్రహ్మ నీకు గొప్పనైన దుర్లభమైన వరమును ఇస్తున్నాను, అగ్నిష్టోమము, దర్శ మొదలగు యజములలో నీది గురుస్థానము. ఎవరేని చేసిన యజము లలో అన్ని అంగములు ఉన్నా అన్నింటినీ సరిగా నిర్వర్తించినా, యజనిర్వహణము చేసిన బ్రాహ్మణులకు దక్షిణలు ఇచ్చినా, నీవు లేని యజము వ్యర్థము అగును” అని వరమిచ్చెను.

### మొగలి పువ్వుకు శాపము

ఆతరువాత కేతకీపుష్పము వైపు చూసి, అసత్యము పల్కిన నీతో పూజలు ఉండకుండా ఉండు గాక అని అనగానే దేవతలు కేతకీపుష్పాన్ని దూరంగా ఉంచారు. దీనితో కలతచెందిన కేతకీపుష్పము పరమేశ్వరుడ వైన నిన్ను చూసిన తరువాత కూడా అసత్య దోషము ఉండునా అని మహాదేవుడిని స్తుతించింది. దానితో ప్రీతి చెందిన శివుడు అసత్యము చెప్పిన నిన్ను ధరించడం జరగదు, కాని కేతకీ పుష్పాన్ని నా భక్తులు ధరిస్తారు. అదేవిధంగా కేతకీ పుష్పము ఛత్ర రూపములో నాపై ఉంటుంది అని చెబుతాడు.

### కామధేనువుకు శాపము

అసత్యాన్ని చెప్పిన కామధేనువును కూడా శివుడు శిక్షించదలచాడు. అసత్యమాడినందుకు పూజలు ఉండవని శివుడు కామధేనువుకు శాపమిచ్చాడు. తోకతో నిజం చెప్పాను కనుక క్షమించుమని కామధేనువు శివుని ప్రాధేయపడింది. భోలాశంకరుడు కనుక, కోపమును దిగమ్రింగి, మొగము తో అసత్యమాడితివి కనుక నీ మొగము పూజనీయము కాదుబీ కాని సత్యమాడిన నీ పృష్ఠ భాగము పునీతమై, పూజలనందుకొనును” అని శివుడు వాక్రుచ్చెను. అప్పటి నుండి గోముఖము పూజార్హము కాని దైనదిబీ గోమూత్రము, గోమయము, గొక్షిరముల పునీతములైనవై, పూజా, పురస్కారాలతో వాడబడుచున్నవి.

## శివరాత్రి పూజా విధానాలు

శ్రీనగర్‌లోని మండి పట్టణంలో శివరాత్రి ఉత్సవాలలో అలంకరించిన శివుని విగ్రహం. ఆ తరువాత బ్రహ్మ, విష్ణువు ఆదిగా గల దేవతలు శివుడిని ధూపదీపాలతో అర్చించారు. దీనికి మెచ్చి శివుడు అక్కడి వారితో “మీరీనాడు చేసిన పూజకు సంతసించితిని. ఈ రోజు నుండి నేను అవతరించిన ఈ తిథి శివరాత్రి పర్వదినముగా ప్రసిద్ధి చెందుతుంది. ఈ రోజున ఉపవాసము చేసి భక్తితో నన్ను లింగ రూపముగా, సాకార రూపముగా ఎవరు అర్చిస్తారో వారికి మహాఫలము కలుగుతుంది” అని చెబుతాడు. తాను ఈ విధంగా అగ్ని లింగరూపముగా ఆవిర్భవించిన ప్రదేశము అరుణాచలముగా ప్రసిద్ధి చెందగలదని చెబుతాడు.

### జాగరణము

జాగరణము అనగా ప్రకృతిలో నిద్రాణమైయున్న శివశక్తిని, శివపూజా భజన లీలా శ్రవణాదులతో మేల్కొలిపి, తాను శివుడై, సర్వమును శివస్వరూపముగా భావించి, దర్శించుటయే నిజమైన జాగరణము. అప్పుడు శివపూజలో సాయుజ్యము, శివభజనలో సామీప్యము, శివభక్తులతో కూడి, శివ విషయములు ప్రసంగించుటలో సలోక్యము, శివధ్యానములో సారూప్యము సిద్ధించునని ఆదిశంకరాచార్యులు మాట ప్రత్యక్ష సత్యమగును. ఈ నాలుగింటిని శివరాత్రి నాడు ప్రత్యక్షముగా సాధించుటయే శివరాత్రి జాగరణము. జాగరణ దినమున ఉపవాసము ఉంటారు. ఈ జాగరణ సమయంలో తామున్న గృహ ఆవరణలోనో, తమ స్వంత పంటపొలాల్లోనో అక్కడి మట్టితో అక్కడే శివలింగాన్ని తయారుచేస్తూ జాముకొక శివలింగం తయారుచేసి పూజిస్తారు.

### రుద్రాభిషేకం

వేదాలలో నుండి ప్రత్యేకమైన మంత్రాలను రుద్ర సూక్తంగా పండితులచే పఠించబడుతుంది. దీనిని శివలింగానికి ప్రాతఃకాలంలో పవిత్రస్నానం చేయిస్తారు. దీనినే రుద్రాభిషేకం అంటారు. శివలింగంతో బాటు గండకీ నదిలో మాత్రమే లభించే సాలిగ్రామం కూడా పూజలందుకుంటుంది. దీని ద్వారా మనసులోని మలినాల్ని తొలగించుకోవడమే ఇందులోని పరమార్థం.

### భారతదేశంలోని 12 జ్యోతిర్లింగాల పేర్లు, స్థలాల జాబితా

నాగేశ్వర్ జ్యోతిర్లింగం(ద్వారక)
సోమనాథ్ జ్యోతిర్లింగం- (గీర్)
మల్లికార్జున జ్యోతిర్లింగం (శ్రీశైలం)
మహాకాళేశ్వర్ జ్యోతిర్లింగం(ఉజ్జయిని)
ఓంకారేశ్వర్ జ్యోతిర్లింగం(ఖాండ్వా)
బైద్యనాథ్ జ్యోతిర్లింగం(దేవ్‌ఘర్)
భీమశంకర్ జ్యోతిర్లింగం(పూణే)
గిరీష్ణేశ్వర్ జ్యోతిర్లింగం(ఔరంగాబాద్)
త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగం(నాసిక్)
రామనాథస్వామి జ్యోతిర్లింగం(రామేశ్వరం)
కాశీ విశ్వనాథ్ జ్యోతిర్లింగం(వారణాసి)
కేదార్‌నాథ్ జ్యోతిర్లింగం(రుద్రప్రయాగ)

## తెలంగాణలో ప్రసిద్ధి శైవక్షేత్రాలు

### తెలంగాణ శివాలయాలు

మహా శివుడు గా కొలుస్తారు. హిమాలయాల్లోని మంచుకొండల్లో ఉంటాడు. నమ్మిన భక్తుల నిండు గుండెల్లో ఉంటాడు. మంచుకొండలెక్కి తన దగ్గరికి రాలేని వారికోసం భక్తుల చుట్టుపక్కలే కొలువై ఉంటాడు. తెలంగాణలో శివుడు కొలువై ఉన్న ప్రముఖ శైవక్షేత్రాలు

### వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ తెలంగాణలోని ప్రసిద్ధ శైవక్షేత్రం. ఇక్కడ శివుడు రాజరాజేశ్వరుడిగా కొలువుదీరాడు. హైదరాబాద్ నుంచి 150 కిలోమీటర్ల దూరంలో ఈ శైవక్షేత్రం ఉంది. ఇంద్రుడి బ్రహ్మహత్య పాపాన్ని నివారణ చేసిన శైవక్షేత్రంగా వేములవాడకు పురాణాల్లో స్థానం ఉంది.

### కొమురవెల్లి

సిద్దిపేట జిల్లాలో ఉన్న కొమురవెల్లి మల్లన్న శివ భక్తులకు సుపరిచితం. 500 సంవత్సరాల క్రితం నుంచే ఇక్కడ శివుడు మల్లన్న రూపంలో పూజలందుకుంటున్నాడని ప్రతీతి. సంక్రాంతి సమయంలో ఇక్కడ జరిగే పట్నాలు చూడడానికి రెండు కళ్లు సరిపోవు. మహా శివరాత్రి నాడు కొమురవెల్లిలో చేసే కల్యాణం చూడడానికి రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పోటెత్తుతారు.

### రామప్ప

కాకతీయులు నిర్మించిన చారిత్రక దేవాలయం రామప్ప. హైదరాబాద్ నుంచి 150 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రసిద్ధ శైవక్షేత్రం ఉంది. రామలింగేశ్వరుడి రూపంలో ఇక్కడ శివుడు భక్తులకు దర్శనమిస్తాడు. అద్భుతమైన శిల్పసంపదకు రామప్ప ఆలయం నిలయం.

### కాళేశ్వరం

జయశంకర్ భూపాలపల్లిలో ఉన్న ఈ శైవక్షేత్రం ఇప్పుడు తెలంగాణ మొత్తానికి సుపరిచితం. ఇక్కడ యముడికి ప్రత్యక్షమైనందున శివుడిని కాళేశ్వరుడు అంటారు. కాళేశ్వరుడిని దర్శించుకున్న తర్వాత ముక్తేశ్వరుడిని దర్శించుకుంటారు. ఇక్కడ ఉన్న లింగానికి రెండు రంధ్రాలుంటాయి. ఆ రంధ్రాల్లో నీళ్లు పోస్తే ఒక ధార గోదావరి, మరొకటి ప్రాణహిత సంగమంలో కలుస్తాయని నమ్మకం

### వేయి స్తంభాల గుడి

వరంగల్ జిల్లా, హనుమకొండలో ఉన్న వెయ్యి స్తంభాల గుడి రాష్ట్రంలోనే కాదు, మొత్తం దేశంలోనే ప్రసిద్ధి. 12వ శతాబ్దంలో కాకతీయ రాజు రుద్రమదేవుడు నిర్మించాడు. వేయి స్తంభాల గుడి త్రికూటాత్మకంగా ఉంటుంది. ఒక కూటంలో శివుడు, ఇంకో కూటంలో విష్ణుమూర్తి, మరో కూటంలో సూర్యభగవానుడు కొలువై ఉన్నారు.

**కీసర:** హైదరాబాద్‌కు అతి దగ్గరో ఉన్న, ఎక్కువమంది వెళ్లే శైవక్షేత్రం ఇది. ఇక్కడ శివుడు రామలింగేశ్వర స్వామి రూపంలో దర్శనమిస్తాడు. పూజ చేసుకోడానికి వారణాసి నుంచి లింగం తీసుకురమ్మని రాముడు ఆంజనేయుడిని పురమాయిస్తాడు. తీరా వారణాసి వెళ్లిన ఆంజనేయుడు అక్కడ ఉన్న 101 లింగాలను చూసి ఏ లింగం తీసుకెళ్లాలో తెలియక 101 లింగాలను తీసుకెళ్తాడట. అప్పటికీ ఆలస్యం కావడంతో శివుడే ప్రత్యక్షమై రాముడికి లింగం ప్రసాదించాడని స్థలపురాణం చెబుతుంది. తాను తెచ్చిన లింగాలకు పూజ చేయలేదని ఆగ్రహించిన హనుమంతుడు లింగాలను విసిరి పారేశాడట. అందుకే కీసరలో ఎక్కడ చూసినా లింగాలే కనిపిస్తాయి.

### పానగల్

భౌతిక శాస్త్రవేత్తలకు సవాల్ విసిరిన పురాతన ఛాయా సోమేశ్వరాలయం ఇక్కడే ఉంది. ఛాయా సోమేశ్వరాలయంగా చెప్పుకునే ఈ శైవక్షేత్రంలో శివలింగం మీద నిత్యం నీడ ఉండడం ప్రత్యేకత. ఆ సమీపంలోనే పచ్చల సోమేశ్వరాలయం ఉంది. నవరత్నాల్లో ఒకటైన పచ్చరాయితో చెక్కబడిన లింగం ఇది. కాకతీయ సామంతరాజుల కాలంలో ఈ ఆలయాలు నిర్మించబడ్డాయి. నల్లగొండ జిల్లా కేంద్రం నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో పానగల్ ఉంది.

### రాచకొండ

రేచర్ల పద్మ నాయకులు పాలించిన రాచకొండ ప్రాంతంలో అనేక శివాలయాలు ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయి. సింగ భూపాలుడి కాలంలో ప్రతిష్ఠించిన పది అడుగుల అరుదైన రాతి శిల్పం ఈ మధ్యే గుప్త నిధుల తవ్వకాల్లో బయటపడింది. 15వ శతాబ్దంలో ప్రసిద్ధి గాంచిన శైవక్షేత్రంగా రాచకొండ చరిత్రకెక్కింది. ఇప్పటికీ అక్కడ ఎన్నో విగ్రహాలు, శిల్ప సంపద చెక్కు చెదరకుండా ఉన్నది.

### ఐనవోలు

వరంగల్ జిల్లాలోని ఈ శైవక్షేత్రాన్ని ఆరో విక్రమాదిత్యుడి మంత్రి అయ్యనదేవుడు క్రీ.శ 1076లో కట్టించాడని చరిత్ర చెప్తోంది. 108 స్తంభాలతో నిర్మితమైన ఈ శైవక్షేత్రం చాళుక్య రాజుల నిర్మాణ శైలిలో ఉంటుంది. ఈ ఆలయంలో శివుడు మల్లన్న అవతారంలో భీకరమైన విగ్రహ రూపంలో దర్శనమిస్తాడు. ప్రతీ మహా శివరాత్రి పర్వదినాన ఇక్కడ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు.

**చెరువుగట్టు:** శ్రీరాముడు ప్రతిష్ఠించిన చిట్టచివరి లింగమే చెరువుగట్టు రామలింగేశ్వరుడిగా చెప్పుకుంటారు. నల్గొండ పట్టణానికి సమీపంలో నెలకొంది. మహా శివరాత్రి సందర్భంగా ఇక్కడ నిర్వహించే బ్రహ్మోత్సవాలకు తెలంగాణ నలుమూలల నుంచి భక్తులు తరలివస్తారు. శివరాత్రి రోజు ఇక్కడ భక్తులు అగ్నిగుండాలు తొక్కడం ప్రత్యేకం.



- బత్తుల గణేష్, జర్నలిస్ట్
(యాదాద్రి భువనగిరి జిల్లా)



## మా నాన్నలా నేనూ...

**- మిమో చక్రవర్తి**

ప్రముఖ బాలీవుడ్ నటుడు, సీనియర్ హీరో మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి, ఎయిర్ టెల్ ఫేం సాషా చెత్రి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'నేనెక్కడున్నా'. కేబీఆర్ సమర్పణలో మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి నిర్మించారు. ఈ సినిమాతో మాధవ్ కోదాడ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఫిబ్రవరి 28న విడుదల కానుంది. ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు గంగాధర్, గోపీనాథ్ రెడ్డితో పాటు టాలీవుడ్ నుంచి పలువురు ప్రముఖులు అతిథులుగా హాజరయ్యారు. వీవీ వినాయక్, బ్రహ్మాజీ, ప్రేమ్ రక్షిత్ వీడియో బైట్స్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సివిల్ సర్వెంట్ గోపీనాథ్ రెడ్డి ఐఏఎస్ మాట్లాడుతూ.. 'నేనెక్కడున్నా' చిత్ర ప్రీ రిలీజ్ వేడుకకు వచ్చినందుకు హ్యాపీగా ఉంది. దర్శకుడు మాధవ్ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు. ఇది చిన్న సినిమా కదా, మన సపోర్ట్ ఇస్తే బాగుంటుందని వచ్చాను. ఇక్కడికి వచ్చిన తర్వాత తెలిసింది ఇది చిన్న సినిమా కాదని. ఇది చిన్న అనబడే పెద్ద సినిమా. అందుకుగానూ, దర్శకుడు మాధవ్‌ని, ఆయనకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నాను. నిర్మాత మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి ఎంతగా కష్టపడి ఉంటారో అని అనిపిస్తుంది. పత్రికా రంగంలో ఉన్న వ్యక్తికి ఎలాంటి సమస్యలు వస్తాయి? ఆ సమస్య లను వారు ఎదుర్కోవడం అవసరమా? అనే ప్రశ్నకు జవాబు ఈ సినిమా. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి పత్రికా రంగం. అలాంటి రంగంలోని వ్యక్తికి సమస్య వస్తే? అనే దానికి జవాబు చూపిస్తూ... మరోవైపు స్త్రీ శక్తికి మనం అవకాశం ఇస్తే, ఎలా ఆకాశం అంత ఎత్తు ఎదుగుతుందో? అనే విషయాన్ని కూడా మాధవ్ ఇందులో చూపించారని తెలిసింది. అందుకు మాధవ్‌ని అభినందనలు తెలుపుతున్నాను. ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా హీరోయిన్ అద్భుతంగా నటించిందని ట్రైలర్ చూస్తే అర్థమైంది. ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న ఈ సినిమా అందరికీ లాభసాటిగా ఉండాలని కోరుకుంటున్నాను.



## 'శివా శివా శంకరా' అంటూ 'కన్నప్ప'

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి రీసెంట్‌గా వచ్చిన 'శివా శివా శంకరా' అనే పాట సోషల్ మీడియాలో చార్ట్ బస్టర్‌గా నిలిచింది. ఈ శివరాత్రికి అన్ని చోట్లా ఈ పాటే మార్మోగిపోయేలా ఉంది. ఇప్పటికే ఈ పాట సోషల్ మీడియాలో ఎన్నో రికార్డులు క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే ఈ పాటను 80 మిలియన్ల (8 కోట్ల) మంది వీక్షించారు. ఇక ఇన్ స్టాగ్రాంలో రెండు లక్షలకు పైగా రీల్స్ చేశారు. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఈ పాట ఆకట్టుకుంది. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఈ ట్రెండ్‌లో చేరి రీల్స్‌తో తమ భక్తిని చాటుకుంటున్నారు. ఇక సోషల్ మీడియా మొత్తం శివ నామస్మరణే కనిపిస్తోంది. అంతటా శివా శివా శంకరా' అనే పాటే వినిపిస్తోంది.

మహా శివరాత్రి సందర్భంగా ఈ పాట మరింతగా ట్రెండ్ అవుతోంది. ఈ పాట అద్భుతమైన విజయం సాధించడం గురించి నటుడు-నిర్మాత విష్ణు మంచు మాట్లాడుతూ.. 'శివా శివా శంకరా' పాటకు వచ్చిన అద్భుతమైన స్పందన చూసి మేం చాలా సంతోషిస్తున్నాం. ప్రజలు దానిని స్వీకరించిన విధానం, రీల్స్ చేస్తూ తమ తమ భక్తిని ప్రదర్శిస్తుండటం ఆనందంగా ఉంది. ఇంతలా ఈ పాట ట్రెండ్ అవుతుందని మేం ఊహించలేదు. శివరాత్రి వస్తున్నందున ఈ పాట మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని అర్థం అవుతోంది' అని అన్నారు. శివభక్తుడైన కన్నప్ప పురాణ కథను అందరి ముందుకు తీసుకు రాబోతున్నారు.

## తెలుగు తెరకు పరిచయం అవుతున్న భైరవి

టాలీవుడ్ స్క్రీన్ కు ఓ కొత్త గ్లామర్ యాడ్ కాబోతుంది. అందం, అభినయం కలగలిసిన భైరవి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతోంది. 'సర్కార్ నౌకరి' ఫేమ్, ప్రముఖ సింగర్ సునీత తనయుడు ఆకాష్ హీరోగా తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై చేస్తున్న ప్రొడక్షన్ నెంబర్ 1 మూవీలో హీరోయిన్‌గా భైరవి నటించింది. ఇది ఆమెకు డెబ్యూ మూవీ అయినప్పటికీ తన ప్రతిభతో ఎంతో పరిణితితో నటించింది. సెంటిమెంట్, ఎమోషనల్ వంటి సీన్లలో భైరవి యాక్టింగ్ నెక్స్ట్‌లెవల్ లో ఉండబోతున్నట్టు చిత్ర యూనిట్ చెబుతోంది. సినిమా విడుదల తర్వాత భైరవిని తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోవడం ఖాయమని చెబుతున్నారు. శివ దర్శకత్వంలో, తాటి బాలకృష్ణ నిర్మాణంలో సీనియర్ నటీనటులు రఘుబాబు, పృధ్వి, ప్రభావతి తదితరులు నటించారు. ఈ సందర్భంగా నిర్మాత తాటి బాలకృష్ణ మాట్లాడుతూ... ''ఈ మూవీ విలేజ్ బ్యాక్ గ్రౌండ్‌లో రూపొందిస్తున్నాం. రొమాంటిక్ లవ్ సస్పెన్స్ కామెడీ చిత్రం. సర్కార్ నౌకరి ఫేమ్ ఆకాష్ హీరోగా నటించే ఈ సినిమా కోసం హీరోయిన్ గా భైరవి తెలుగు తెరకు తొలి పరిచయం చేస్తున్నాం. అచ్చమైన పల్లెటూరి అమ్మాయి పాత్రలో భైరవి సరిగ్గా సరిపోతుంది. హీరోకి మరదలు పాత్ర చేస్తుంది. ఆమె పాత్ర సినిమాలో హైలైట్ గా ఉండబోతోంది.





## డిఫరెంట్ కాన్సెప్ట్‌తో 'రా రాజా'

శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ తెరకెక్కించిన చిత్రం 'రా రాజా'. ఆర్టిస్టుల్ని చూపించకుండా కేవలం కథ, కథనాల మీదే నడిచే సినిమా ఇది. అసలు మొహాలు చూపించకుండా సినిమాను తీయడం అనేది మామూలు సాహసం కాదు. ఇలాంటి అద్భుతమైన ప్రయోగం చేసి మెప్పించేందుకు రెడీ అయింది 'రా రాజా' టీం. ఈ చిత్రానికి బూర్లే హరి ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కిట్టు లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రాన్ని మార్చి 7న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు.

ఈ క్రమంలో రా రాజా చిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేసిన విలక్షణ నటుడు జేడీ చక్రవర్తి మాట్లాడుతూ..'రా రాజా చిత్రానికి సంబంధించిన టైటిల్, పోస్టర్ చూస్తుంటేనే ఎంతో ఇంట్రెస్టింగ్‌గా ఉంది. మాములూగా అమ్మాయి హగ్ చేసుకుని, ముద్దు పెడితే హ్యాపీగా ఉంటుంది. కానీ ఈ పోస్టర్‌లో అమ్మాయి అలా హగ్ చేసుకుంటున్నా కూడా భయమేస్తోంది. పోస్టర్‌లో ఉన్న కలరింగ్, ఫాంట్, ట్యాగ్ లైన్ ఇవన్నీ చూస్తుంటే ఇందులో చాలా చాలా ట్విస్టులు ఉన్నాయని అర్థం అవుతోంది. ఇదొక సూపర్ నేచురల్ థ్రిల్లర్ అని తెలుస్తోంది. అసలు హీరో హీరోయిన్ల మొహాల్ని కూడా చూపించడం లేదు. ఒక్క మొహాన్ని కూడా చూపించకుండా భయపెట్టడం మామూలు విషయం కాదు. ప్రపంచంలో ఏ హారర్ దర్శకుడు కూడా మొహం చూపించకుండా సినిమా తీయలేదు. ఇలాంటి ఓ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో సినిమా చేయడం గ్రేట్. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలి. దర్శక, నిర్మాతలకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు.

## 'రాజాసాబ్' షూట్‌లో ఆయనను చూసి ఆశ్చర్యపోయా

**-మాళవిక మోహన్**

మాళవిక మోహనన్ ఈ కేరళకుట్టి గురించి అందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఈ భామ 'ది రాజాసాబ్'లో ప్రభాస్‌తో కలిసి నటిస్తుంది. ప్రభాస్ గురించి చేసిన కొన్ని ఆసక్తికర్ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె ప్రభాస్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. బాహుబలి నుంచి తాను ప్రభాస్‌కు పెద్ద అభిమానినని, అప్పటి నుంచి ఆయనతో కలిసి పని చేయాలని కలలు కన్నానని మాళవిక చెప్పారు. 'ది రాజాసాబ్' షూటింగ్‌లో ప్రభాస్‌ను చూసి తాను ఆశ్చర్యపోయానని పేర్కొన్నారు. అంత పెద్ద స్టార్ చాలా నార్మల్‌గా, సపోర్టివ్‌గా ఉండటం, సెట్‌లో ఉన్న అందరితో సరదాగా గడపడం, టీమ్ మొత్తానికి మంచి ఫుడ్ పంపించడం, దగ్గర ఉండి బిర్యానీ తినిపించడం వంటివి చూసి తాను ఆశ్చర్యపోయానని తెలిపారు. 'నిజంగా ప్రభాస్ చాలా స్వీట్' అంటూ మాళవిక మోహనన్ ప్రభాస్‌ను ప్రశంసించారు. ప్రభాస్ ఎక్కడున్నా ఎవరికన్నా నచ్చుతాడు అందుకే కదా రాజు ఎక్కడున్నా రాజే అని అంటారు అని సోషల్ మీడియాలో వరుస కామెంట్లు పడుతున్నాయి.





## పొట్టచెక్కలు అయ్యేలా నవ్వించడానికి 'మ్యాడ్' గ్యాంగ్ రెడీ

బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా 'మ్యాడ్ స్క్వేర్'ను ప్రకటించినప్పటి నుండి, సినీ ప్రియులంతా ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'లడ్డు గానీ పెళ్లి', 'స్వాతి రెడ్డి' పాటలు ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఇప్పుడు ఆ అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లేలా 'మ్యాడ్ స్క్వేర్' నుంచి టీజర్ విడుదలైంది. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న 'మ్యాడ్ స్క్వేర్' టీజర్ ఈరోజు విడుదలైంది. విడుదలైన నిమిషాల్లోనే ఈ టీజర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఈ వేసవికి 'మ్యాడ్ స్క్వేర్', ప్రేక్షకులకు మరిచిపోలేని వినోదాన్ని పంచనుందని టీజర్ తో స్పష్టమైంది.

మ్యాడ్ సినిమాలో తనదైన ప్రత్యేక శైలి హాస్య సన్నివేశాలు, ఆకర్షణీయమైన కథనంతో ఎంతో పేరు తెచ్చుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఈ సీక్వెల్ తో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నారు. మొదటి భాగంలో తమ అల్లరితో నవ్వులు పూయించిన నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ మరియు విష్ణు ఓఐ (లడ్డు).. 'మ్యాడ్ స్క్వేర్'లో అంతకుమించిన అల్లరి చేయబోతున్నారు. టీజర్ లో వారి అల్లరి, పంచ్ డైలాగ్ లు కడుపుబ్బా నవ్విస్తున్నాయి.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**